RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

( వాస్తవాలు వెలుగులోకి )

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 232 రంగారెడ్డి ఎడిటర్ : గంజి వెంకటేశ్ బుధవారం, ఆగష్టు 13, 2025 పేజీలు : 8 వెల: 3 రూ

Volume: 03 Issue :232 Rangareddy Editor: Ganji Venkatesh Wednesday, August 13, 2025 Pages:8 Price: 3/-

## అనిశెట్టి రజిత మృతికి కెసిఆర్ సంతాపం



హైదరాబాద్,ఆగస్ట్ 12(పద్మక్రాంతి):

ప్రముఖ కవయిత్రి, అభ్యుదయ స్త్రీవాద రచయిత్రి, తెలంగాణ సాహితీవేత్త అనిశెట్టి రజిత మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, పీడిత వర్గాల పట్ల సామాజిక బాధ్యతతో కూడిన సాహిత్యాన్ని అందించిన వరంగల్ బిడ్డ అనిశెట్టి రజిత మరణం తెలంగాణకు తీరని లోటన్నారు. తెలంగాణ గొప్ప ప్రజాస్వామిక సాహితీవేత్తను కోల్పోయిందన్నారు. వారి అకాల మరణంతో శోకతప్తులైన బంధు మిత్రులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో
# అప్రమత్తం

- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- ఉద్యోగులకు మూడురోజుల పాటు సెలవులు రద్దు
- అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్,ఆగస్ట్ 12(పద్మక్రాంతి):

తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రవ-ుత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజర-య్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని

మిగతా 3 లో



## బీహార్ ఓటర్ల జాబితా సవరణ



- విచారణచేపట్టిన సుప్రీంకోర్టు
- వివరాలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం
- ఆధార్‌ను పౌరసత్వంగా గుర్తించలేమన్న ధర్మాసనం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(పద్మక్రాంతి):



బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించాలన్న ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే సరైన వివరాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం సూచించింది. విచారణ క్రమంలో ఆర్జేడీ నేత మనోజ్ ఝా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. ఓ నియోజకవర్గంలో 12 మంది చనిపోయారని ఈసీ పేర్కొందని, కానీ వారు సజీవంగా ఉన్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. మరో సందర్భంలో.. బతికే ఉన్న వ్యక్తులను చనిపోయినట్లు ప్రకటించారని ఆరోపించారు. అయితే.. ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేదీ వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్లు, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్లు- ప్రకటించడం వంటి తప్పిదాలను సరిదిద్దవచ్చని.. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే.. వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి 'సుప్రీం' ధర్మాసనం సూచించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి ముందు ఎంతమంది ఓటర్లు ఉన్నారు; గతంలో నమోదైన మరణాల సంఖ్య; ఇప్పుడు నమోదు చేసిన మరణాల సంఖ్య

మిగతా 3 లో

## రాష్ట్రంలో ఎకో టూరిజం
## అభివృద్ధిపై దృష్టి

- వనరులను సద్వినియోగం చేసేలా ప్రణాళికలు
- అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సౌకర్యాలు
- అటవీశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



3 లో

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్
# కేసుల పరిష్కారం

**ఎనిమీ ప్రాపర్టీ ఆస్తులు గుర్తించి తగు చర్యలు**

**ఉన్నతాధికారులతో సమీక్షించిన కేంద్రమంత్రి బండి సంజయ్**

న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(పద్మక్రాంతి):



నెలాఖరులోపు స్వాతంత్ర్య సమరయోధుల పింఛను కేసులను పరిష్కరిం చాలని అధికారులను కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశించారు. సంబంధిత శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన.. దీనిపై తక్షణమే సర్వే చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని కేంద్రమంత్రికి అధికారులు తెలిపారు. 600కుపైగా ప్రాపర్టీస్ వేలందశలో ఉన్నాయని వివరించారు.

మిగతా 3 లో

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

- అభిశంవసన తీర్మానం స్వీకరించిన స్పీకర్

న్యూఢిల్లీ,ఆగస్ట్12(పద్మక్రాంతి):



ఇంట్లో నోట్ల కట్టలు లభించిన ఘటనలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు తిరిగింది. ఆయన అభిశంసన కోసం లోక్‌సభ సభ్యులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్పీకర్ ఓం బిర్లా స్వీకరించారు. ఈ ఉదంతంపై విచారణ కోసం ముగ్గురు సభ్యులతో కూడిన ఓ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఈ ప్యానెల్‌లో సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్

3 లో

## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**

హైదరాబాద్,ఆగస్ట్12(పద్మక్రాంతి):

సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్.
విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన




బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు- డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ ఒ÷ఎవి పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు

మిగతా 3 లో

## బిఆర్ఎస్ కదనభేరీ సభ
# మరోమారు వాయిదా

- భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన
- త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల

కరీంనగర్,ఆగస్ట్ 12(పద్మక్రాంతి):



కరీంనగర్ వేదికగా బిఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా వేసినట్లు- ఆయన తెలిపారు.
రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట్ 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే

మిగతా 3 లో

## మూడురాష్ట్రాల్లో సెమీ కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

- ఎపి,ఒడిషా, పంజాబ్‌లో ఏర్పాటుకు కేబినేట్ ఆమోదం
- రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం

న్యూఢిల్లీ,ఆగస్ట్ 12(పద్మక్రాంతి):

ఎపిలో సెమీ కండక్టర్ ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చింది.




3 లో

# తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు



- ఉరుములు,మెరుపులతో వానలు పడతాయ్
- ప్రజలు అసవరమైతే తప్ప బయటకు రావద్దు
- ప్రయాణాలు వాయిదా వేసుకోవాలన్న వాతావరణ శాఖ
- భారీగా నీటి చేరికతో సాగర్ 16 క్రస్ట్ గేట్లుఎత్తి నీటి విడుదల
- నీట మునిగిన వరంగల్ జంటనగరాలు
- మత్తడి పోస్తున్న పలు గ్రామాల చెరువులు
- పొంగి ప్రవహిస్తున్న ఆకేరు వాగు

మిగతా 3 లో

## అమరావతి కోసం రూ.81,317 కోట్ల మేర పనులు

- సిఆర్‌డిఎ ప్రతిపాదనలపై చంద్రబాబు సమీక్ష



అమరావతి,ఆగస్ట్12(పద్మక్రాంతి):

ఏపీ రాజధాని నిర్మాణం కోసం మొత్తం రూ.81,317 కోట్ల మేర పనులను సీఆర్డీయే ప్రతిపాదించిందని సీఎం చంద్రబాబు తెలిపారు. మంగళవారం అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో పురపాలక శాఖ మంత్రి నారాయణ, పురపాలక, సీఆర్డీయే, ఏడీసీ ఉన్నతాధికారులు,

3 లో

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

సంపాదకీయం

# పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ ఓ గుంటనక్క !

పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ మరోమారు ప్రేలారు. మొననటి ఆపరేషన్ సింధూ-ర్‌తో బుద్ది రానట్టుగా ఉంది. భారత్ చేసిన తప్పు ఏంటంటే పక్కలో బల్లెంలా ఉన్న పాక్‌ను నమ్మడమే. కాల్పుల విరమణను నోటిమాటగా నమ్మి విరమించుకోవడం తప్పు. ఇకపోతే భారతదేశ విభజనతో పాకిస్థాన్ ఏర్పడిందన్న కనీస జ్ఞానం లేని పాలకులు ఇప్పుడు భారత్‌పై అక్కసు వెళ్లగక్కుతున్నారు. అమెరికా ద్గ్గరకు తీసే కొద్దీ పాక్ సైన్యాధ్యక్షుడు మునీర్ నెచ్చిపోయి మాట్లాడుతున్నారు. అమెరికాను ఉగ్రవాదులు వెంటాడి ట్విన్ టవర్స్‌ను కూల్చి విషయం మర్చి పోయిన ట్రంప్ భారత్‌ను వ్యతిరేకించే క్రమంలో పాక్‌ను మళ్లీ చేరదీస్తు న్నాడు. పాక్ పన్నాగాలు తెలిసీ మనం మొన్నటి ఆపరేషన్ సిందూర్ సమయంలో అనవసరంగా తొందర పడ్డామా అన్నది ఆలోచించాలి. మునీర్ లాంటి గుంటనక్కలను ఇంకా నమ్మకుండా జాగ్రత్త పడాలి. ఇకపోతే స్వాతంత్ర్య వేడుకలు జరుపుకోబోతున్న తరుణంలో భారత స్వాత్ర్య ఉద్యమ చరిత్ర గురించి ప్రజలు తెలుసుకోవాలి. బ్రిటిషర్ల దమనకాండ కన్నా విభజన వల్ల జరిగిన రక్తపాతమే అధికం. దాదాపు పదిలక్షల మంది ఊచకోతకు గురయ్యారంటే ఆ రక్తపాతం ఎంతగా పారిందో నేటితరం తెలుసుకోవాలి. విభజన గాయాలను అధ్యయనం చేయాలి. బ్రిటిష్ వారు పోతూపోతూ దేశాన్ని మతప్రాతిపదకన విభజించే చిచ్చు పెట్టారు. ఇందుకు గాంధీ, నెహ్రూ,జిన్నాల పాత్రను కాదనలేం. ఒక్కటిగా ఉన్న భారతావనిని ముక్కలు చేద్దామ్న ప్రతిపాదనను ఆనాడు గాంధీ,నెహ్రూలు పట్టించుకోలేకపోయారు. బ్రిటిష్ వారు పాలించడం వల్ల కలిగిన నష్టం కంటే విభజించడం వల్ల కలిగిన నష్టం పూడ్చుకోలేకుండా పోయింది. పాక్ ఇప్పుడు పక్కలో బల్లెంలా ఉగ్రవాదంతో భారత్‌తో చెలగాటమాడుతోంది. విభజనను ఆపడానికి నాటి నాయకులకు శక్తి లేకుండా ..స్వాతంత్ర్యంతో ముడిపెట్టి చేతులు కట్టేశారు. ఓ రకంగా ఈ నష్టం భూమ్యాకాశాలు ఉన్నంత వరకు తీరవనే చెప్పాలి. మతతత్వం సమాజాన్ని కార్చిచ్చులా భస్మీపటలం చేస్తుందని ఆనాటి విభజన రుజువు చేసింది. నేటికీ అది రావణకాష్టంలా రగులూతనే ఉంది. అందుకు ఇటీవలి పహల్గమ్ వరకు ఎన్నో రక్తపాతాలను చూఊశాం. విద్వేషం, విధ్వంసాలతో కూడా విభజన సాగింది. భరత మాత నుదిటిపై నేటికీ ఆ రక్తపు చారికలు ఇంకా వరదలా కొనసాగుతూనే ఉన్నాయి. అలాంటి మహా భయంకరమైన విధ్వంసం, విషాదం మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు చోటు చేసుకొంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంబరం కంటే దేశ విభజన కారణంగా జరిగిన రక్తతర్పణమే భయంకర విషాదంగా మారింది. లక్షలాది అమాయకులు ఊచకోతలకు గురయ్యారు. వేలాదిమంది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు. ఆస్తులు లూటీ అయ్యాయి. స్వాతంత్ర్య ఉత్సవాలు జరుపుకోబోతున్నవేళ దేశం మరోమారు నాటి విభజన రక్తపాతాన్ని గుర్తు చేసుకోవాలి. మతతత్వం మనుషులను ఎంత భయంకరంగా విభజిస్తుందో అన్నది మరువలేని గాయంగా మిగిలింది. అన్నదమ్ముల్లా ఉన్న హిందూముస్లింలను మతం పేరుతో బ్రిటిషర్లు విభజించి పాలించారు. ఇదే మీ దేశం అంటూ గీతగీసి వెళ్లారు. జాతీయోద్యమం కులమతాలకు అతీతంగా ప్రజలను ఏకం చేస్తుంటే కొందరు రాజకీయనేతలు స్వార్ధ ప్రయోజనాలను ఆశించిన మతతత్వం రాజేసారు. 1937 నాటికి అది మరింత తీవ్రస్థాయి దాల్చింది. జిన్నా ద్విజాతి సిద్దాంతాన్ని ముందుకు తెచ్చాడు. ఈ దేశంలో ఇతర మతాలను అణచివేసి హిందూరాజ్యం స్థాపించాలని కాంగ్రెస్ ప్రయత్ని స్తోందని జిన్నా రెచ్చగొట్టుడు ప్రసంగాలు మొదలెట్టాడు. గాంధీ మీద తీవ్ర విమర్శలు చేశాడు. దీంతో సొంత గడ్డ మీద హిందువులంతా బానిసలయ్యారు. విభజిత పాక్ భూభాగం నుంచి గుట్టలుగా శవాలు ఢిల్లీకి వచ్చాయి. అక్కడి హిందువులను ఊచకోత కోశారు. ఊచకోతలు తప్పించుకుని మిగిలిపోయిన వారు పాక్‌లో బలవంతంగా ముస్లింలుగా మారాల్సి వచ్చింది. బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లాంలోకి మార్చారు. ఇది మన స్వాతంత్ర్య చరిత్రలో మిగిలిన విషాదం. భారత జతీయోద్యమంలో లక్షలాది హిందూ ముస్లిం ప్రజలు భుజం భుజం కలుపుకొని కదన రంగంలో పోరాడితే... జిన్నా విద్వేషాగ్నిని రగిలించే ప్రయత్నాలకు బ్రిటిషర్లు ఆజ్యం పోశారు. మతాలకు అతీతంగా అనేకమంది నాయకులు స్వరాజ్యం కోసం పోరాడుతుండగానే ముస్లిం లీగ్ చాపకింద నీరులాగ మతతత్వాన్ని విస్తరింపచేసింది. 1947 నాటికి అది పతాకస్థాయికి చేరింది. పోతూ పోతూ బ్రిటీషు వాళ్లు మన దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చటానికి, ఇంకా అనేక కార్చిచ్చులు రగిలించటానికి కారణమైంది. మరోపక్క కాంగ్రెస్‌లో అధికారం కోసం జరిగిన ముఠా తగాదాలు కూడా దీనిని చిన్నదిగా చేశాయి. తూర్పు బెంగాల్లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు జరిగాయి. ఒకదానికి ఒకటి ప్రతీకారంగా మతతత్వవాదులు ప్రజలను రెచ్చ గొట్టారు. హిందూ - ముస్లిం విబేధాలు దారుణ మారణ కాండకు దారి తీసినా పెద్దా పట్టించుకోలేదు. ఇండియా వైస్రాయి మౌంట్ బాటన్ ... ఏప్రిల్‌లో రాజకీయ పక్షాలతో చర్చలు జరిపాడు. తరువాత 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దేశ విభజన, స్వాతంత్ర్య ప్రకటన చేశాడు. ముస్లింలీగ్ ప్రేరేపించిన మతతత్వం విజృంభించి, దేశం రెండుగా విడిపోయింది. ఇలా స్వాతంత్ర్య ఉత్సాహం ఉవె-వ్వెత్తున లేవాల్సిన 1947 ఆగస్టు 15.. మతకలహాల నీడతో అంధకారమై పోయింది. మత ప్రతిపాదికన ప్రజలు తమ తమ ఇళ్లను, ఆస్తులను వదిలి వెళ్లిపోవాల్సి వచ్చింది. అదే సందర్భంలో పిచ్చెక్కిన మతోన్మాదం దాడులకు, దౌర్జన్యాలకు బరి తెగించింది. హత్యలూ, అత్యాచారాలూ, అత్యంత అమానవీయ సంఘటన లూ చోటు చేసుకున్నాయి. రైళ్లు రక్తసిక్త మృతదేహాలతో, అగమ్యగోచర విషాద వదనాలతో ప్రయాణించాయి. వేలాది మంది ప్రజలు తమ ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తమదైన నేలను వదిలి, తమది కాని గడ్డ మీదికి కేవలం మతం ప్రతిపాదికన కాందిశీకులుగా తరలిపోవాల్సి వచ్చింది. మధ్యలోనే ఎంతో మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోయారు. మహిళలను ఎవరెవరో బలవంతంగా లాక్కెళ్లిపోయి, అత్యాచారాలకు పాల్పడ్డారు. వేలాదిమంది బాలబాలికలు తమ తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి, అనాథలై పోయారు. ప్రజలకు అవసరమూ, ఆమోదమూ లేని దేశ విభజన సృష్టించిన ఇలాంటి విషాద, విచారకర దృశ్యాలెన్నో ఇప్పటికీ కళ్లముందు కదలాడుతున్నాయి. ఇవన్నీ తెలుసుకోవాలి. దాదాపు 2 శతాబ్దాలు ఏండ్లు భారత్‌ను ఏలిన ఆంగ్లేయులు వెళ్లిపోతూ భారత ఉపఖండంలో పెట్టిన విభజన చిచ్చు నేటికీ దాయాది దేశాల మధ్య రగులుతూనే ఉన్నది. దేశ విభజనతో స-ుమారు 1.5 కోట్ల మంది పౌరులు నిరాశ్రయులయ్యారు. దాదాపు పది లక్షల మందిని బలితీసుకున్న విభజన గీత నేటికీ రక్తమోడుతూనే ఉన్నది. భారతదేశం నుంచి 60 లక్షల మంది పాకిస్థాన్‌కు తరలిపోతే.. పాకిస్థాన్ నుంచి 40 లక్షల మందికి పైగా భారతదేశానికి తరలి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఘర్ష-ణల్లో రెండు లక్షల నుంచి 20 లక్షల మంది వరకు మరణించారని చరిత్ర చెబుతోంది. చట్టాన్ని అమలు చేసే వారు లేక మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయి. విభజిత పాక్, బంగ్లాలో ఇంకా ఛాందసవాద మతోన్మాదుల విజృంభణ కారణంగా అక్కడి మైనార్టీ హిందువులు విధిలేక మతం మారడమో, హత్యలకు గురికావడమో జరుగు తూనే ఉంది. చరిత్ర తెలియని మునీర్ లాంటి మూర్ఖులు భారత్ గురించి ప్రేలుతుంటే చూస్తూ ఊరుకోవడం సరికాదు. సరైన సమయంలో గట్టిగా బుద్ధి చెప్పాల్సిందే.

# విభజనతో పాటే కాశ్మీర్ చిచ్చు




- నాటి పాలకుల దృష్టి లోపం
- సమర్ధ నాయకత్వ లోపంతో సమస్యలు

న్యూఢిల్లీ,ఆగస్ట్12(పద్మక్రాంతి):

బ్రిటిష్ పాలకలు దేశాన్ని విభజించడమే కాకుండా.. అనేక మెలికలు పెట్టి వెళ్లారు. అలాంటి దాంట్లో కాశ్మీర్ సమస్య ఒకటి. నేటికీ అది రావణకాష్టంగా మారడానికి కారణం వారి కుత్సిత రాజకీయ తంత్రమే. వెళుతూవెళుతూ సంస్థానాలను వారి స్వేచ్ఛకు వదిలేసి వెళ్లారు. ఇదే క్రమంలో భారత్ ఆశ్రయం పొంది భారత్‌లో విలీనం కావడానికి కాశ్మీర్ రాజు హరిసింగ్ చేసిన ప్రయత్నాల ను విభజిత పాక్ అడ్డుకుంది. కొంత భాగాన్ని ఆక్రమించడంతో దిక్కులేని స్థితిలో కాశ్మీర్ రాజు భారత్ ఆశ్రయం పొందాడు. అయితే ఆనాటి ప్రధాని నెహ్రూ తాత్సారం, ఉదాసీనత కారణంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ సమస్య అలాగే ఉండిపోయింది. అలాగే 370 ఆర్టికల్‌తో కొత్త చిచ్చును కూడా నెహ్రూ రాజేశారు.

తొలుత కశ్మీర్ రాజు హరిసింగ్ స్వతంత్రంగా ఉ ంటానని చేసి, పాకిస్థాన్‌తో మమేకం అయ్యేందుకు ప్రయత్నించారు. కానీ వెంటనే తమతో మమేకం కాకపోవడంతో పాకిస్థాన్‌లోని ప్రభుత్వం ఆక్రమిత కశ్మీర్ భాగంలోని గిరిజనులను ఉసిగొలిపితే కశ్మీర్ రాజు హరిసింగ్.. నాటి నెహ్రూ ప్రభుత్వాన్ని శరణు కోరారు. తర్వాత కశ్మీర్ కూడా భారతదేశంలో భూభాగమైనా.. ఆక్రమిత కాశ్మీర్ సమస్యనేటికీ తెగడంలేదు. కాశ్మీర్ రాజు ఒప్పందం మేరకు కాశ్మీర్ యావత్తూ భారత్ భూభాగంగా ఉండాలి. కానీ పాక్ పాలకు తీరు, నాటి భారత్ పాలకుల ముందు చూపు లేకపోవడం కారణంగా నేటికి దానిని రావణ కాష్టంగా మార్చేశాయి. మిలిటెంట్ల చొరబాట్లు, పాక్ సైన్యం అకారణంగా కాల్పులు జరుపడం నిత్యకృత్యంగా మారింది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలకు దారి తీసింది. మత ఘర్షణల నివారణకే దేశ విభజన వందేండ్ల పోరాటం తర్వాత భారత్ 1947లో వలస పాలకుల నుంచి విముక్తి పొందింది. బ్రిటన్ పార్లమెంట్ స్థానంలో భారత స్వాతంత్ర్య చట్టం అమలులోకి వచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి బ్రిటీషువారి పాలన ముగుస్తుందని ఆ చట్టం నిర్దేశించింది. అలాగే దేశాన్ని రెండు సార్వభౌమ దేశా-లైన ఐక్య భారత్, అధినివేశ పాకిస్థాన్‌గా విభజించాలని సూచించింది. రెండు దేశాలకు కేటాయించాల్సిన ప్రాంతాల పర్యవేక్షణకు బ్రిటీషు వారు సర్ సిరిల్ రాడ్క్లిఫ్‌ను రంగంలోకి దించారు. వృత్తిరీత్యా న్యాయాధికారి రాడ్క్లిఫ్‌ను సరిహద్దు కమిషన్‌కు ఛైర్మన్‌గా నియమించారు. ఒక దేశాన్ని రెండు స్వతంత్ర దేశాలుగా విడగొట్టే గీత గీయడానికి ఈ కమిషన్‌ను నియమించారు. ఢిల్లీ దేశ విభజన అనంతరం దాదాపు 1.5 కోట్ల మంది తమ నివాస ప్రదేశాలను వదిలి రాడ్క్లిఫ్ గీతకు అటూ ఇటూ ప్రయాణించారు. వారిలో కొందరు కాలినడకన, మరికొందరు రైళ్లలో, బస్సుల్లో రవాణా వసతి ఏది దొరికితే దానిలో గీత దాటారు. ఈ సందర్భంగా జరిగిన మతోన్మాద మారణకాండలో దాదాపు పదిలక్షల మంది తమ ప్రాణాలు కోల్పోయారు. లక్షల కుటుంబాలు సర్వస్వం కోల్పోయి వీధిన పడ్డాయి. వేల మంది మహిళలపై లైంగిక దాడులు జరిగాయి. దేశవిభజనతో ఒక ప్రాంతం నుంచి మరోప్రాంతానికి తరలివెళ్తున్న నిరాశ్రయులైన జనంతో ఢిల్లీ గుడారాల నగరంగా మారి పోయింది. ఇండ్లను, పుట్టి పెరిగిన ప్రాంతాలను వదిలి, మతకల్లోలాల్లో సర్వం పోగొట్టుకొని శరణార్థులుగా మారారు. పాకిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులదీ ఇదే పరిస్థితి. అదే సమయంలో ఢిల్లీ జనాభాలో.. వలస వచ్చిన ప్రజల సంఖ్య దాదాపు మూడోవంతు వరకు చేరుకున్న దంటే.. ఏ స్థాయిలో వలసలు జరిగాయో ఊహించుకోవచ్చు. నిట్టనిలువునా చీలిన పంజాబ్ లోనూ ఇదే పరిస్థితి. పలు కాలేజీలు వలస ప్రజల శిబిరాలుగా మారిపోయాయి. కనీస సౌకర్యాలు లేక, ఆహారం లేక జనం అలమటించిపోయారు. ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ ఆహారం రోజుకు ఒక చపాతీకి తగ్గించారు.

ఆకలితో అల్లాడి వేల మంది మరణించారు. ఇంతటి దారుణం తరవాత కూడా పాక్ భారత్‌తో యుద్ధం చేసి ఓడిపోయింది ఆనాడే ఆక్రమిత కాశ్మీర్ సంగతి తేల్చి వుంటే ఇవాళ ఈ గతి ఉండేది కాదని చరిత్రకారులు అంటారు.

# రేవంత్ రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

## బిసి రిజర్వేషన్లతో పాటు...స్థానిక ఎన్నికలు

## గెలుపు కోసం బిఆర్ఎస్, బిజెపిల వ్యూహాలు

హైదరాబాద్,ఆగస్ట్12(పద్మక్రాంతి):



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వంటి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమయం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటుంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్ష నటరాజన్ పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతంగా సమీక్షలు, పాదయా-త్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీహిల్స ఉప ఎన్నికలో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యలే వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మార నున్నాయి. బిసి రిజర్వేషన్లు ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తవ-ువుతున్నాయి. విపక్ష బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమయ్యింది. అందువల్ల బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడబోతున్నది. కాంగ్రెస్ వైఫల్యాలనే ఎక్కువగా ప్రచారానికి ఉపయోగించుకోనుంది. ఇక్కడ గెలవడం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కార్యాచరణ సిద్దం చేసుకుంటోంది. ఇక్కడ విజయం సాధించి తెలంగాణలో ఇక బిజెపి, కాంగ్రెస్‌లకు స్థానం లేదని నిరూపించాలన్న పట్టుదలతో బిఆర్ఎస్ ఉంది. మరోవైపు ఈ ఉపఎన్నికకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్త మవుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహరచన లో తలమునకలై ఉన్నాయి. ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో బిఆర్ఎస్, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భాజపా భావిస్తోంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పట్టు సాధించేందుకు పావులు కదుపుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులు ఎవరన్నది బహుశా ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నానబెట్టడం ఖాయం.

# మోడీతో పాక్‌కు తీవ్ర నష్టం

- భారత్‌పై యుద్ధం మినహా మరోదారి లేదు
- పాక్ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ప్రేలాపన

లాహోర్,ఆగస్ట్12(పద్మక్రాంతి):



నరేంద్ర మోదీ సారథ్యంలోని భారత ప్రభుత్వ చర్యలు పాక్‌కు చాలా నష్టం కలిగించాయి. ఈ చర్యలకు మనమంతా ఐకమత్యంగా ఎదురొడ్డి నిలవాలని పాకిస్థాన్‌కు చెందిన మాజీమంత్రి బిలావల్ భుట్టో అన్నారు. అధికారంలో లేకపోవడంతో ఖాళీగా ఉన్న ఆయన తన పార్టీని అధికారంలోకి తీసుకునిరావాలంటే భారత్ వ్యతిరేక వైఖరితో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. గతంలో మోడీపైనా విపరీత వ్యాఖ్యలు చేసిన భిలావల్ తాజాగా సింధు జలాల ఒప్పందం నిలుపుదల ఇలాగే కొనసాగితే భారత్‌పై యుద్ధం మినహా పాక్‌కు మరో ప్రత్యామ్నాయం ఉండకపోవచ్చని వార్నింగ్ ఇచ్చారు. పాక్ ప్రజలు యుద్దానికి సమర్థులంటూ రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. 'మేము యుద్ధం ప్రారంభించ లేదు. కానీ, ఆపరేషన్ సిందూర్ లాంటి దాడులు మళ్లీ చేస్తే పాక్‌లోని అన్ని ప్రావిన్స్‌ల (రాష్ట్రాలు) ప్రజలు మీతో (భారత్) పోరాడేందుకు సిద్ధమే. ఈ యుద్ధంలో భారత్‌కు ఓటమి తప్పదు' అని అన్నారు. పహల్గాం ఉగ్ర దాడి తరువాత భారత్ పాక్‌పై ఆపరేషన్ సిందూర్‌ను ప్రయోగించిన విషయం తెలిసిందే. పాక్‌కు గట్టి బుద్ధి చెప్పేందుకు సింధు నదీ జలాల ఒప్పందం అమలును కూడా నిలిపివేసింది. దీంతో, పాక్‌లో నదీ జలాల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో తప్పును సరిదిద్దుకోవాల్సిన పాక్ నేతలు తమ దేశ ప్రజల్లో భారత్‌పై అకారణ ద్వేషం రగిలించి రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.ఇప్పటికే పాక్ ఆర్మీ చీఫ్ ము-నీర్.. అణుబాంబు ప్రయోగిస్తామంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమైపోతుందని హెచ్చరించారు. సింధు జలాలను అడ్డుకునేందుకు భారత్ చేపట్టే నిర్మాణాలను కూడా కూల్చేస్తామని అన్నారు. నిర్మాణాలు పూర్తయ్యే వరకూ వేచి చూసి ఆపై ధ్వంసం చేస్తామని హెచ్చరించారు. సింధు జలాలు భారతీయ కుటుంబ ఆస్తి కాదని కామెంట్ చేశారు. ఈ నదీ జలాల ఒప్పందం నిలుపుదలతో 250 మిలియన్‌ల మంది పాకిస్థానీలకు ఆహార కొరత ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. మునీర్ వ్యాఖ్యలకు భారత్ గట్టిగా బదులిచ్చింది. ఈ బాధ్యతారహిత వ్యాఖ్యలను ప్రపంచం అర్థం చేసుకుందని కామెంట్ చేసింది. పాక్‌లో అణ్వాయుధాలకు భద్రత లేదని, అక్కడి మిలిటరీ టెర్రరిస్టులతో కుమ్మక్కయ్యిందని ఈ వ్యాఖ్యలు మ-రోసారి స్పష్టం చేశాయని భారత విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది.తాజాఆ బిలావల్ భుట్టో వ్యాఖ్యలుకూడా ప్రజలను రెచ్చగొట్టేందుకే అని అర్థం చేసుకోవచ్చు.

# కాణిపాకం వినాయక బ్రహ్మోత్సవాలు

- వైభంగా నిర్వహించేలా ఏర్పాట్లు

కాణిపాకం,ఆగస్ట్12(పద్మక్రాంతి):

కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలకు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ అధికారులు అందరు కలసి వినాయక చవితి రోజున మూల విరాట్‌కు నిర్వహించే అభిషేకం, భక్తుకు స్వామి దర్శనం కల్పించడంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ మహాకుంభాభిషేకాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. 27నుంచి ప్రారంభ మయ్యే బ్రహ్మోత్సవాలు 21 రోజుల పాటు కొనసాగనున్నాయి. సామాన్య భక్తులకు పెద్దపీట వేయ నున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. బ్రహ్మోత్సవాల నిర్వహణపై పలు నిర్ణయాలు తీసుకున్నారు. రెండేళ్ల తర్వాత బ్రహ్మోత్స వాలను నిర్వహిస్తున్నందున భక్తుల సంఖ్య పెరగొచ్చని అభిప్రాయపడ్డారు. భక్తులెవరూ ఇబ్బందులకు గురికాకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు పరిసర గ్రామస్తులు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు జరిగే రోజుల పాటు ఆలయంలో ఆర్జిత సేవలను రద్దు చేయనున్నారు. కాణిపాకం విచ్చేసే భక్తులకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులను నడపనుంది. భక్తులకు బస, ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయనున్నారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు విజవంతం చేయాలన్నారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి



**హైదరాబాద్,ఆగస్ట్ 12(పద్మక్రాంతి):**

తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి.
ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్, అరెంజ్ అలర్టులు జారీ చేసింది. అయితే మరోసారి వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. ఈ మేరకు ప్రజలందరూ.. అప్రమత్తంగా ఉండాలని సూచిస్తుంది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే ఛాన్స్ ఉందని ప్రజలు అనవసరంగా బయటకు రావొద్దని పేర్కొంది. వర్షం పడే సమయంలో చెట్ల కింద కూడా ఉండకూడదని హెచ్చరిస్తుంది. ప్రయాణాలు మానుకోవాలని, లేని
పక్షంలో వాయిదా వేసుకోవాలని తెలుపుతుంది. భారీ వర్షాల కారణంగా రోడ్లు, బస్టాండ్, రైల్వే స్టేషన్లు జలమయం అవుతున్నాయి. కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముందస్తు.. చర్యలు చేపడుతుంది. ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తూ.. అధికారులను ప్రజలతో సమన్వయం అయ్యేలా.. చూస్తుంది. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లా ప్రజలు వర్షాల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని తెలుపుతున్నారు. పొలాల దగ్గరకు వెళ్లాల్సిన రైతుల కూడా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజల దృష్ట్యా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495 కు ఫోన్ చేయాలని అధికారులు వెల్లడించారు. ఇకపోతే ఎగువన కురుస్తున్న వర్షాలతో నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం పెరిగింది. దీంతో అధికారులు 16 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టుకు 1,77,173 క్యూసెక్కుల వరద వస్తోంది. స్పిల్‌వే ద్వారా 1,28,768 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. సాగర్ ప్రస్తుత నీటి మట్టం 589 అడుగులుగా ఉంది. ఇకపోతే వరంగల్, హనుమకొండ, కాజీపేటలో భారీ వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో హనుమకొండ బస్టాండ్, చౌరస్తా, ఇతర లోతట్టు- ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. రహదారులు జలమయమయ్యాయి. ఇళ్లల్లోకి వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. రోడ్డుపై భారీగా నీరు నిలవడంతో ఎక్కడికక్కడే వాహనాలు నిలిచిపోయాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. వర్ధన్నపేటలోని ఆకేరువాగు పొంగిపొర్లుతోంది. సంగెం మండలం ఎల్గూరురంగంపేట పెద్దచెరువు, పర్వతగిరి మండలం ఏనుగల్లు ఊరచెరువు మత్తడి పోస్తోంది. ఎల్గూరు స్టేషన్ పరిధిలోని తిమ్మాపురం- ఎల్గూరు రంగంపేట గ్రామాల మధ్య రైల్వే అండర్ పాసు పూర్తిగా నీటితో నిండిపోయింది. దీంతో ఆ గ్రామాల మధ్య వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి రెండు వైపులా రహదారి దిగ్బంధం కావటంతో ఎల్గూరు రంగంపేట గ్రామం జల దిగ్బంధమైంది. వరదల కారణంగా వర్ధన్నపేట తహశీల్దార్ కార్యాలయం నీట మునిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గ్రామాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ఆముదాల పల్లెలో గండివాగు పంట పొలాల మీదుగా ఉధృతంగా ప్రవహిస్తోంది. గొల్లబుద్ధారం గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల ప్రాంగణం పూర్తిగా జలమయమై, విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గ్రామంలో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. గద్దగుంట వాగు పొంగి, భూపాలపల్లి నుంచి రాంపూర్,గొల్లబుద్ధారం మీదుగా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిపై నీరు నిలిచిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదిలావుంటే గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో తెలంగాణలోని పలు ప్రాంతాలు తడిసి ముద్దావుతున్నాయి. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్, హనుమకొండ, మహబూబ్‌నగర్, జనగామ, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్ట్రంలో బుధవారం అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. యాదాద్రి
భువనగిరి, మహబూబ్‌నగర్, హనుమకొండ, జనగామ, వరంగల్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, సిద్దిపేట, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని.. అందుకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

## బీహార్ ఓటర్ల జాబితా సవరణ

మొదటి పేజీ తరువాయి

వంటి వివరాలపై ప్రశ్నలు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపింది. బిహార్ ఎస్ఐఆర్‌లో సామూహికంగా ఓటర్లను తొలగిస్తే తక్షణమే జోక్యం చేసుకుంటామని జులై 29న సర్వోన్నత న్యాయస్థానం పేర్కొన్న విషయం తెలిసిందే.
అంతకుముందు జులై 10న చేపట్టిన విచారణ సందర్భంగా.. బిహార్‌లో ఎస్ఐఆర్‌ను నిర్వహించాలన్న ఈసీ నిర్ణయంపై స్టే విధించేందుకు నిరాకరించింది. అదేవిధంగా ప్రాథమిక పత్రాలుగా ఆధార్, రేషన్ కార్డుతో పాటు స్వయంగా ఓటర్ ఐడీ కార్డును పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ఆధార్ సేవలను కీలకమైన గుర్తింపు డాక్యుమెంట్‌గానే పరిగణనలోకి తీసుకుంటున్నామని, భారతదేశ పౌరసత్వానికి అది కచ్చితమైన రుజువు కాదని, సరైన వెరిఫికేషన్ తప్పనిసరని ఎన్నికల కమిషన్ అనుసరిస్తున్న వైఖరిని సుప్రీంకోర్టు సమర్థించింది. బిహార్ ప్రత్యేక సమగ్ర సవరణ కు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఆధార్‌ను కంక్లూజివ్ ప్రూఫ్‌గా ఆమోదించలేమని ఎన్నికల కమిషన్ చెప్పడం సరైనదేనని జస్టిస్ సూర్య కాంత్ అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టే అధికారం ఈసీఐకి ఉందా అనే ప్రాథమిక అంశాన్ని నిర్ణయించాల్సి ఉంటుందని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. అలాంటి అధికారం లేనట్టయితే ఈ అంశం ఇక్కడితో ముగుస్తుందని, ఆ అధికారం ఈసీఐకి ఉన్నట్లయితే ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియపై ఎలాంటి అభ్యంతరాలు ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. పిటిషనర్ల తరఫు న్యాయవాది కపిల్ సిబాల్ తన వాదన వినిపిస్తూ, 1950 తర్వాత పుట్టిన ప్రతివ్యక్తి భారతదేశ పౌరుడేనని, అయితే ప్రస్తుతం జరుగుతున్న ఎక్సర్‌సైజ్‌లో విధానపరమైన తీవ్ర తప్పిదాలున్నాయని అన్నారు. ఉదాహరణగా ఒక చిన్న అసెంబ్లీ నియోజకవర్గంలో నివసిస్తున్న 12 మందిని చనిపోయినట్టు- పేర్కొన్నారని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓ) తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించ లేదని అన్నారు. పోల్ ప్యానల్ సరైన విధానాన్ని అనుసరించకపోవడం వల్ల పెద్ద సంఖ్యలో ఓటర్ల తొలగింపు జరిగిందని, ముఖ్యంగా అవసరమైన దరఖాస్తులు సమర్పించలేక పోయిన వారిపై ఈ ప్రభావం ఉంటుందని అన్నారు. 2003 ఓటర్ల జాబితాలో పేరున్న వారిని కూడా కొత్తగా ఫామ్‌లు సమర్పించమనడం, అలా చేయని పక్షంలో రెసిడెన్స్‌లో ఎలాంటి మార్పు లేనప్పటికీ వారిని తొలగించడం జరుగుతుందన్నారు. ఈసీఐ ప్రకటించిన గణాంకాల ప్రకారం 7.24 కోట్ల మంది అవసరమైన ఫామ్స్ దాఖలు చేశారని, అయినా 65 లక్షల మంది ఓటర్ల పేర్లు సరైన వెరిఫికేషన్ లేకుండా తొలగించారని అన్నారు. పేర్ల తొలగింపును బలపరచే ఎలాంటి సర్వే నిర్వహించ లేదని అఫిడవిట్‌లో ఎన్నికల కమిషన్ అంగీకరించిందని ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటువంటి ప్రక్రియలో కొన్ని లోపాలు ఉంటాయని ఈసీ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది రాకేశ్ ద్వివేది వాదించారు. చనిపోయిన వ్యక్తులను బతికి ఉన్నట్టు-, సజీవంగా ఉన్నవారిని చనిపోయినట్టు- ప్రకటించడం వంటి తప్పదాలని సరిదిద్ద వచ్చన్నారు. ఇది కేవలం ముసాయిదా జాబితా మాత్రమేనని కోర్టుకు విన్నవించారు. ఈ క్రమంలోనే వాస్తవాలు, గణాంకాలతో సిద్ధంగా ఉండాలని ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు ధర్మాసనం సూచించింది. ఇదిలా ఉండగా.. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ ఇప్పటికే పూర్తయ్యింది. ఈ నెల 1న ముసాయిదా జాబితాను ప్రచురించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ చేపట్టక ముందు రాష్ట్రంలో మొత్తం నమోదిత ఓటర్ల సంఖ్య 7.9 కోట్లుగా ఉండగా, ముసాయిదాలో అది 7.24 కోట్లకు తగ్గింది. సెప్టెంబర్ 30న తుది జాబితాను ప్రకటించనున్నారు. అయితే, ఈ వ్యవహారంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

### రాష్ట్రంలో ఎకో టూరిజం
## అభివృద్ధిపై దృష్టి

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,ఆగస్ట్ 12(పద్మక్రాంతి):**

రాష్ట్రంలో ఎకో టూరిజం అభివృద్ధిపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సింగపూర్ వంటి దేశాల్లో 30 ఎకరాల్లోనే నైట్ సఫారీలు ఉన్నాయని... మన దగ్గర భారీ విస్తీర్ణాల్లో అటవీ ప్రాంతాలు.. అందులోనే నదులు, జలపాతాలు ఉన్నందున మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసే ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. అటవీ శాఖపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. మన దగ్గర అమ్రాబాద్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్ ఫారెస్టులున్నా తెలంగాణ వాసులు ఇతర రాష్ట్రాల్లోని బందీపూర్, తడోబా వంటి ప్రాంతాలకు పులుల సందర్శనకు వెళుతున్నారని సీఎం అన్నారు. అమ్రాబాద్, కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులకు సందర్శకుల సంఖ్య పెంచేలా సౌకర్యాలు కల్పించాలని సీఎం ఆదేశించారు. అటవీ, రెవెన్యూ శాఖల మధ్య భూ వివాదాల పరిష్కారానికి సంయుక్త సర్వే చేపట్టాలని సీఎం సూచించారు. కలెక్టర్లు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వరంగల్ కాకతీయ జూ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో పెద్ద నగరమైన వరంగల్‌లో జూ ను ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలన్నారు. అటవీ జంతువుల దాడిలో మృతిచెందిన లేదా గాయపడిన వారికి, పశువులు, పెంపుడు జంతువులు కోల్పోయిన వారికి తక్షణమే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇందుకు సీఎం ఆర్ఎఫ్ నుంచి అవసరమైన మేరకు నిధులు వినియోగించుకోవాలని సీఎం సూచించారు. అటవీ శాఖ పరిధిలో చేపడుతున్న రహదారులు, ఇతర అభివృద్ధి పనులకు అవసరమైన అనుమతుల విషయంలో అటవీ శాఖ, ఆయా పనులు చేపడుతున్న శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సీఎం సూచించారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నుంచి అనుమతులను సాధ్యమైనంత త్వరగా సాధించాలన్నారు. అడవుల్లో వన్య ప్రాణుల సంరక్షణ, వాటి కదలికలను గమనించేందుకు ఏర్పాటు- చేసిన కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానించాలని సీఎం ఆదేశించారు. అటవీ శాఖలో అధికారుల కొరతపైనా సీఎం ఆరా తీశారు. రాష్ట్రానికి తగిన సంఖ్యలో ఐఎఫ్ఎస్ అధికారుల కేటాయింపుపై కేంద్రంతో సంప్రదించాలని సీఎస్‌కు సూచించారు. అటవీ శాఖలో ప్రమోషన్లు... ఉద్యోగాల భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను తక్షణమే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖలో ఉత్తమ పని తీరు కనబర్చుతున్న వారికి అవార్డులను ఇచ్చే ప్రక్రియను పునరుద్ధరించాలని సీఎం సూచించారు. సమీక్షలో రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, పీసీసీఎఫ్ డాక్టర్ సి.సువర్ణ, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఎలుసింగ్ మేరు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మూడురాష్టాల్లో సెమి కండక్టర్ ప్రాజక్టుల ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

దేశంలో నాలుగు కొత్త సెమీ కండక్టర్ ప్రాజెక్టులు ఏర్పాటు- చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. ఏపీ సహా ఒడిశా, పంజాబ్‌లో సెమీ కండక్టర్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.4,594 కోట్ల వ్యయంతో వీటిని ఏర్పాటు- చేయనున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. అలాగే, పట్టణ రవాణాను మరింత బలోపేతం చేసేలా లక్నో మెట్రో ఫేజ్ 1బి నిర్మాణానికి ఆమోదం తెలిపింది. దీన్ని రూ.5,801 కోట్లతో చేపట్టనున్నట్లు పేర్కొంది. అరుణాచల్‌ప్రదేశ్‌లో 700 మెగా వాట్ల జలవిద్యుత్ ప్రాజెక్టుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వివరాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో సెమీ కండక్టర్ ఎకో సిస్టమ్ గణనీయంగా ఊపందుకుంటున్న వేళ తాజా నిర్ణయం మరింత ప్రయోజనకరంగా మారనుంది. ఇప్పటికే దేశంలో ఆరు సెమీ కండక్టర్ ప్రాజెక్టులు వివిధ దశల్లో ఉండగా.. తాజాగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన నాలుగు కొత్త ప్రాజెక్టులతో ఈ సంఖ్య మొత్తంగా 10కి చేరింది. 2034 నాటికి నైపుణ్యం కలిగిన వారికి మరింతగా ఉపాధి అవకాశాలు సృష్టించడంలో ఇవి కీలకంగా పనిచేయనున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ ఎకోసిస్టమ్‌కు ఉత్ప్రేరకంగా పనిచేయడం ద్వారా ఇవి పరోక్షంగా అనేక ఉద్యోగాల కల్పనకు ఉపయోగపడనున్నాయి టెలికాం, ఆటోమోటివ్; డేటా సెంటర్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్‌లో సెమీకండక్టర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ఆమోదించిన ఈ నాలుగు కొత్త సెమీకండక్టర్ ప్రాజెక్టులు దేశంలో సాంకేతిక పరిజ్ఞానంలో స్వావలంబన సాధించడంలో, ఆత్మనిర్భర్ భారత్‌ను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని కేంద్రం పేర్కొంది. ఏపీకి సెమీ కండక్టర్ల ప్రాజెక్టు కేటాయిస్తూ కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నేతృత్వంలో సెమీ కండక్టర్ తయారీ ఏపీకి వస్తోందన్నారు. రాష్ట్రానికి సెమీకండక్టర్ తయారీ ప్రాజెక్టును మంజూరు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు చెబుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ దక్షిణ కొరియాకు చెందిన కంపెనీతో 96 మిలియన్ యూనిట్ల వార్షిక సామర్థ్యంతో ఒప్పందం కుదుర్చుకుంటుందని తెలిపారు. సెమీకండక్టర్లను మొబైల్ ఫోన్లు, సెట్ టాప్ బాక్సులు, ఆటోమొబైల్స్, ఇతర ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్‌లో ఉపయోగిస్తారని.. తద్వారా ఆత్మనిర్భర భారత్‌కు ఈ ప్రాజెక్టు ఎంతో దోహదపడుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

## జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారం కీలక మలుపు

మొదటి పేజీ తరువాయి

అరవింద్ కుమార్, మద్రాస్ హైకోర్టు జస్టిస్ ఎమ్ఎమ్ శ్రీవాత్సవ, సీనియర్ న్యాయవాది బీవీ ఆచార్యులు సభ్యులుగా ఉన్నారు. అభిశంసన తీర్మానంపై ప్రతిపక్ష, పాలక పక్షానికి చెందిన 146 మంది సంతకం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ అభిశంసన ప్రక్రియ ప్రారంభం కావాల్సిందేనని అన్నారు. అవినీతికి పార్లమెంటు పూర్తిగా వ్యతిరేకమని చెప్పారు. ప్రజలకు న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని అన్నారు. ఇక స్పీకర్ ఏర్పాటు- చేసిన కమిటీ ఈ ఉదంతానికి సంబంధించిన సాక్షులు ప్రశ్నించి, ఆధారాలను పరిశీలిస్తుంది. విచారణ అనంతరం, తుది నివేదికను స్పీకర్‌కు సమర్పిస్తుంది. అనంతరం నివేదికను సభ ముందు ఉంచుతారు. ఈ ఉదంతంలో న్యాయమూర్తి దోషిగా తేలిన పక్షంలో ఆయన అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరుగుతుంది. రాజ్యసభలో కూడా ఇదే ప్రక్రియను అమలు చేస్తారు. ఉభయ సభలు ఆమోదించిన తీర్మానానికి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపిస్తారు. దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంటి ఆవరణలో కాలిపోయిన నోట్ల కట్టలు దొరికాయి. మంటలను ఆర్పేందుకు వచ్చిన సిబ్బంది వాటిని గుర్తించారు. ఈ ఘటనపై అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా.. అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో ఒక కమిటీ-ని వేశారు. ఆ కమిటీ నోట్ల కట్టలు దొరికింది వాస్తవమేనని తేల్చింది. ఆ నివేదికను జస్టిస్ వర్మ సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. అక్కడ ఆయనకు చుక్కెదురైంది.

మొదటి పేజీ తరువాయి

## సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు- ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశువును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

## అమరావతి కోసం రూ.81,317 కోట్ల మేర పనులు

నిర్మాణ పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు హాజరయ్యారు.
రాజధానిలో ప్రస్తుతం రూ.50,552 కోట్ల విలువైన పనులకు -టెండర్లు పిలిచినట్లు- సీఎం చెప్పారు. 74 ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. హౌసింగ్, ఇతర భవనాల నిర్మాణాలు, ఎల్పీఎస్ మౌలిక సదుపాయాలతోపాటు- రోడ్లు, డక్టులు, వరద నియంత్రణ పనులు కూడా చేపట్టినట్లు- వెల్లడించారు. రికార్డు -టైమ్‌లో రాజధాని నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను సీఎం ఆదేశించారు.

## ఫ్రీడమ్ ఫైటర్స్ పెన్షన్ కేసుల పరిష్కారం

వేలం వేసిన ఆస్తుల ద్వారా ప్రభుత్వానికి రూ.107 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. పెండింగ్ ఫైళ్లను వేగంగా క్లియర్ చేసిన అధికారులను కేంద్రమంత్రి అభినందించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తన కార్యాలయంలో పునరావాస విభాగంసీనియర్ అధికారులు, ఇండియాలో శత్రు ఆస్తుల సంరక్ష అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా స్వాతంత్య్ర సమరయోధుల పెన్షన్లు, శత్రు ఆస్తుల ఆర్థికీకరణ, శరణార్థుల పునరావాసలపై అధికారులు కేంద్ర మంత్రికి సమగ్ర నివేదిక అందజేశారు. స్వాతంత్య్ర సమరయోధుల పెన్షన్ కేసులను ఈ నెలాఖరులోపు పరిష్కరించాలని బండి సంజయ్ అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా 12,800 ఎనిమీ ఆస్తులున్నాయని అధికారులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు వివరించారు. 600లకుపైగా ఎనిమీ ప్రాపర్టీస్ వేలం దశలో ఉన్నాయని తెలిపారు. ఫ్రీడం ఫైటర్స్ పెన్షన్ కేసులను పరిష్కరించి, ఎనిమీ ఆస్తులపై తక్షణమే సర్వే చేయించాలని ఆయన అధికారులకు సూచించారు. తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ కేసుల పురోగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. దేశవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఎనిమీ ప్రాపర్టీస్ సమస్యలను పరిష్కరించేందుకు సర్వేను వేగవంతం చేయాలని ఆయన చెప్పుకొచ్చారు.

## బిఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు- తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. తొలుత ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కదన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంనిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట్ 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది. అయితే వర్షాల కారణంగానే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు- జరుగుతున్నాయని, అయితే.. వాతావారణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. భేరి ఎప్పుడు నిర్వహించే విషయాన్ని.. తదుపరి ప్రకటిస్తామని, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో కోరారు.

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం



సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

తెలుగు దినపత్రిక

# ముందస్తు అరెస్టులతో.. హిందువుల ఐక్యతను ఆపలేరు



పాపన్నపేట ,ఆగస్టు12 (పద్మక్రాంతి)

హిందువుల వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్క హైందవుడు తిప్పి కొట్టాలని జిల్లా బజరంగ్దళ్ విద్యార్థి ప్రముఖు బోల కృష్ణ, విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు బద్దపురం సంగమేశ్వర్ అన్నారు . హైదరాబాదులోని పెద్దమ్మ గుడి కూల్చిన సందర్భంగా మంగళవారం నాడు హిందూ సంఘాల పిలుపుమేరకు పెద్దమ్మ గుడి వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వాణకు రాష్ట్ర శాఖ పిలుపునిచ్చింది. కుంకుమార్చనకు పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లే ప్రయత్నంలో పోలీసులు అడ్డుకొని ముందస్తుగా అరెస్టు చేసి సొంత పూచి కత్తుపై వదిలివేశారు. ఈఅరెస్టులతో హిందువుల ఐక్యతను. మనోభావాలను. దెబ్బతీయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెద్దమ్మ గుడిని పునర్నిర్మాణం చేపట్టి హిందువుల మనోభావాలను కాపాడాలన్నారు. హిందువుల వ్యతిరేక చర్యలను ప్రభుత్వం ఇప్పటికైనా మానుకోవాలని వారు హెచ్చరించారు.

## గువ్వల చేరికతో అంతర్ మదనంలో పోతుగంటి

పద్మక్రాంతి, ఆగస్టు 12 (కల్వకుర్తి ప్రతినిధి):



అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇటీవల బి ఆర్ ఎస్ కి రాజీనామా చేసి బీజేపీలో చేరారు. దీంతో బీజేపీలో ఉన్న మాజీ ఎంపీ పోతుగంటి రాములు. ఆయన కుమారుడు భరత్ రాజకీయ భవిష్యత్తుపై చర్చ జరుగుతోంది. గతంలో వీరిద్దరి మధ్య తీవ్ర విభేదాలుండేవి. ఇప్పుడు ఒకే పార్టీలో కలిసి ఉంటారా. లేక ఇతర పార్టీల వైపు చూస్తారా అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ పరిణామం అచ్చంపేట రాజకీయాల్లో కొత్త మలుపునకు దారితీసింది.

## ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ను కలిసిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు.



కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 12,(పద్మక్రాంతి ప్రతినిధి ):

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆర్టీసీ డిపోలో ఉద్యోగం చేసి రిటైర్ అయిన ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ దీర్ఘకాలిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను విన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి వారికి సానుకూలంగా స్పందించి వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే చొరవ పట్ల రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల పక్షాన నిలబడిన ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కే. మల్లేష్, కార్యదర్శి టీ.దివాకర్, ఎస్ కే. ఆస్గర్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం...

- కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్....

పద్మక్రాంతి, ఆగస్టు 12,(కల్వకుర్తి ప్రతినిధి):



ఓట్ల చోరీ పై ఆధారాలతో సహా నిరూపించి దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ప్రతిపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ సహా విపక్ష ఇండియా కూటమి పార్టీల ఎంపీలను పోలీసులు అరెస్ట్ చేయడం అక్రమం. అప్రజాస్వామికమని డీసీసీ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్ ఖండించారు. ఎన్నికల సంఘాన్ని కలిసి ఓట్ల చోరీపై వినతి పత్రం ఇస్తామని శాంతి యుతంగా వెళ్తున్న ఎంపీలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామిక చర్యగా విమర్శించారు. అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేసి ఓట్ల చోరీ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా భారత్ జోడో. నఫ్రత్ చోడో ప్రజాస్వామ్యాన్ని. రాజ్యాంగాన్ని కాపాడాలని పోరాటం చేస-్తున్న రాహుల్ గాంధీ ఓట్ల చోరీ పై పోరాటం చేస్తున్నారు. శాంతియుత ర్యాలీ ద్వారా ఈసీ కి వినతి పత్రం సమర్పించాలని భావించిన మా నాయకులను అరెస్ట్ చేయడం సరికాదు దీనికి బీజేపీ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదు అని నిజాముద్దీన్ వ్యాఖ్యానించారు.

## రాజ్యాంగానికి నాలుగవ పిల్లర్ మీడియా

- బ్రహ్మకుమారీస్ డైరెక్టర్ బి.కే. సుమంగళ




పద్మక్రాంతి, ఆగస్టు 12, (సంగారెడ్డి జిల్లా ప్రతినిధి):

సంగారెడ్డి పట్టణంలోని రాజంపేటలో బ్రహ్మకుమారీస్ సంస్థలు మీడియా వారికి రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రహ్మకుమారీస్ సంస్థ డైరెక్టర్ బి.కె సుమంగళ పాల్గొన్నారు. రాజ్యాంగానికి నాలుగో పిల్లర్ మీడియాని ఆమె తెలిపారు. మీడియాలో పనిచేసే వ్యక్తులు ఈ రోజుల్లో చాలా సమయం బిజీగా ఉంటారు అయినప్పటికీ కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించి మానసికంగా శాంతి అనుభూతి పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీదర్ బ్రహ్మకుమారి సెంటర్ ఇన్చార్జి బి.కే. సునంద, బి.కే. అన్నపూర్ణ, బీ.కే. జగదీశ్వర్, బి.కే. రాజవర్ధన్, బి కే సంతోష్, బి.కే. రాధిక విశ్రాంత మండల విద్యాధికారి మరియు అడ్వకేట్ డి అంజయ్య, విశ్రాంత సైనికులు పాల్గొన్నారు.

# దేశస్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం "ఏఐఎస్ఎఫ్"

- ఉప్పల్ డిపో వద్ద ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ వేడుకలు
- విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు కొనసాగిద్దాం
- - ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,పుట్ట లక్ష్మణ్

మేడిపల్లి,ఆగస్టు 12,పద్మక్రాంతి:






ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పల్ డిపో కార్యాలయం వద్ద అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ హాజరయి శ్వేతా అరుణ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్,ఆజాద్ ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబృద్దీన్ బాసు,ప్రేమ్ నారాయణ భార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు12 న అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆవిర్భవించిందని, పోరాటాలు,త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై,శాస్త్రీయ విద్య,కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తూ గత 90 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సు కోసం అశేష త్యాగాలు చేస్తూ గల్లి నుండి ఢిల్లీ వరకు ఉద్యమాలే ఊపిరిగా - పోరాటాలే ప్రాణంగా - విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "చదువుతూ పోరాడుతాం - చదువుకై పోరాడుతాం" అంటూ తెలంగాణ రైతాంగ పోరాటంలో, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని వీరోచిత పోరాటం,18 సంవత్సరములకు ఓటుహక్కు ఉద్యమం, మలిదశ తెలంగాణ పోరాటంలో,హాస్టళ్ల సమస్యలపై,విద్య వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పాలకులపై అలుపెరుగని సమరశీల పోరాటాలు చేసి దేశంలో ఎన్నో విజయాలు సాధించింది. భవిష్యత్తులో పాలకులు అవలంబిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై ఏఐఎస్ఎఫ్ పోరాటం కొనసాగుతుందని పుట్ట లక్ష్మణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్,ఉపాధ్యక్షులు హరీష్, మహేష్,ఆదిత్య,శివ,సాయి, అరవింద్,చిన్న,దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆస్పటల్ సిబ్బంది నిరసన.

కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఆగస్టు 12,(పద్మక్రాంతి ప్రతినిధి):



కుమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్,పేషంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బందికి గత మూడు సంవత్సరాల నుండి పెండింగులో ఉన్న పిఎఫ్, ఈఎస్ఐ పూర్తి వివరాలు తెలియజేయాలి, అలాగే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ. చిరంజీవి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అనేకసార్లు డిసిహెచ్ఎస్ చెన్నకేశవ ని కలిసినప్పటికీ రేపు మాపు అంటూ కాలయాపన చేసారే తప్ప సమస్యలు పరిశీలించడం లేదని అన్నారు. ఇప్పటికైనా చెన్నకేశవ పై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశా-ారు. కనీస వేతనం 26,000 చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ లేదా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు, ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని అని అన్నారు. కాంట్రాక్టర్ తో అప్పటి సూపర్డెంట్ డిసిహెచ్ఎస్ చిన్న కేశవ కుమ్మక్కయి కార్మికులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా చిన్న కేశవ పై విచారణ జరిపి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఏఐటీయూసీ) జిల్లా కార్యదర్శి మల్లేష్,కార్మికులు నవీన్, మమత, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# గణిత శాస్త్రం సులభ పద్ధతులో నేర్చుకోవాలి...

విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసుదేవరావు...







పద్మక్రాంతి, ఆగస్టు 12,(కల్వకుర్తి ప్రతినిధి):

కల్వకుర్తి మండలంలోని మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వాసుదేవరావు ఆధ్వర్యంలో గణిత సాధన- సులభమేళకువలు అనే అంశంపై పాఠశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించి గణితానికి సంబంధించిన అనేక విషయాలను వివరించారు. గణితంలోని ప్రతి భావనను లోతుగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. కేవలం సూత్రాలను కంఠస్థం చేయకుండా. భావన వెనుక ఉన్న కారణాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యమని. ప్రతి ఒక్కరూ ఒకే విధంగా నేర్చుకోరు. మీకు బాగా నచ్చే మరియు గణితాన్ని అర్థం చేసుకోవడానికి సహాయపడే అభ్యాస పద్ధతిని కనుగొనండి. ఉదాహరణకు. మీరు వీడియో పాఠాలు చూడటం. పుస్తకాలు చదవడం లేదా ట్యూటర్తో కలిసి పని చేయడం వంటివి చేయవచ్చు అని అనంతరం ప్రతి విద్యార్థికి గణితం వర్క్ బుక్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ వెంకటరమణ గారు మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితము ప్రతి వ్యక్తికి ఎంతో అవసరమని గణితం లేనిదే మానవ జీవితం లేదని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసులు. ఆనంద్ కుమార్ రెడ్డి. శ్యామల దేవి. జైపాల్ నరసింహ. నరసింహ గౌడ్. గోపాల్. నారాయణ గౌడ్. యాదయ్య గౌడ్. పాండు. మన్సూర్. ప్రభావతి. దాసు, రాజశ్రీ. ఛాత్రోపాధ్యాయులు ఉన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం





- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

పద్మక్రాంతి, ఆగస్టు 12(యాచారం):

కాంగ్రెస్ తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలో రూ. 8.71కోట్ల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు. మాల్ కేంద్రం లో రూ. 85 లక్షలతో నూతనంగా నిర్మించిన కో-ఆపరేటివ్ బ్యాంక్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం సాయి శరణం గార్డెన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల వ్యాప్తంగా సుమారుగా 5000 మందికి రేషన్ కార్డుల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం మేడిపల్లి, నానక్ నగర్,గ్రామాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్లకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. పేద ప్రజల సంక్షేమానికి సీఎం రేవంత్ రెడ్డి చిత్త శుద్ధితోపనిచేస్తున్నారు. ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదల సంక్షేమానికి కట్టుబడి ఉండి పారదర్శకంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య , ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి,కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్రెడ్డి,వైస్ చైర్మన్ కారింగ్ యాదయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నర్సింహ్మా ,మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపీపీలు గజ్జి రామకృష్ణ, కె.శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి,ముడెడ్ల వెంకట్ రెడ్డి,అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, సురేందర్ రెడ్డి,అరవింద్ నాయక్, ఐఎన్ టియుసి మండల అధ్యక్షుడు కొమ్ము సురేష్,నర్రె శ్రీశైలం,షాహిద్, ముచ్చర్ల యాదగిరి,మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి (రెవెన్యూ).

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 12 (పద్మక్రాంతి ప్రతినిధి):



రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి. ప్యాట్లు,ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. అదనపు కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# బోడుప్పల్లో "డబుల్ బెడ్ రూమ్" పేరుతో డబల్ స్కాం

- ఇండ్లు ఇప్పిస్తానని పేదల నుండి డబ్బులు వసూలు చేసిన వెలిశెట్టి నాగరాజు
- సుమారు 5 కోట్ల వరకు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపణ
- కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన మేడిపల్లి పోలీసులు

**మేడిపల్లి,ఆగస్టు12,పద్మక్రాంతి:**



ప్రతి ఒక్కరూ తమకు ఒక సొంత గూడు ఉండాలని కలలు కంటారు. ముఖ్యంగా పట్టణాలలో ఉండే పేద, మధ్య తరగతి ప్రజలకు అందనంత దూరంలో భూముల ధరలు ఉండడంతో వారి సొంత ఇంటి కల నిజంగా కలగానే మిగిలిపోతుంది. ప్రభుత్వాలు ప్రవేశం పథకాలపై ఆశగా ఎదురు చూస్తూ ఉంటారు.నిరుపేదలే లక్ష్యంగా వారి ఆశలను ఆసరాగా తీసుకొని కొందరు వ్యక్తులు ఇండ్లు ఇస్తామని నయవంచన చేస్తు కోట్లాది రూపాయలు దండుకుంటారు. అలాంటి ఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ అమృత కాలనీలో నివాసం ఉండే వెలిసెటి నాగరాజు అనే వ్యక్తి గత కేసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ లు ఇప్పిస్తానని,తను బిఆర్ఎస్ నాయకుడని ప్రజలను నమ్మించి ఒక్కొక్కరి దగ్గర 35 వేల నుండి లక్ష రూపాయల వరకు వసూలు చేసి 200 పైగా బాధితుల నుండి సుమారు 5 కోట్లు వసూలు చేసి చేతులెత్తేశాడు.ఇప్పటివరకు ఇండ్లు రాకపోవడంతో తమ మోసపోయామని గ్రహించిన బాధితులు మేడిపల్లి పోలీసులను ఆశ్రయించారు.బాధితుల్లో కొందరు నేరుగా నాగరాజుకు ఫోన్ పే,నగదు రూపంలో చెల్లించగా,మరి కొందరు



మధ్యవర్తుల సహాయంతో డబ్బులు చెల్లించారు.బాధితులు ఎక్కువ శాతం ఆటో కార్మికులు,మేస్త్రీలు, కూరగాయల వ్యాపారులు, రెక్క ఆడితే గాని డొక్కారని చిరు ఉద్యోగులు ఉండడం అత్యంత బాధాకరం.బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన మేడిపల్లి పోలీసులు నాగరాజును రిమాండ్ కు తరలించారు.

# చెంగిచెర్లలో "వన మహోత్సవం"

- డివిజన్లో ఇంటింటికి మొక్కల పంపిణీ చేసిన మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్





**మేడిపల్లి,ఆగస్టు 12,పద్మక్రాంతి:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వందరోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 1 వ డివిజన్లో ఒక్క మార్పు-అభివృద్ధికి మలుపు అన్న నినాదంతో వన మహోత్సవం లో భాగంగా స్థానిక మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ ఇంటింటికి పూల మొక్కలు,పండ్ల మొక్కలు పంపిణీ చేశారు.ప్రతి ఒక్కరికి ఐదు మొక్కల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ వెంకటేష్,నరేష్,చిన్న ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 13.3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు

**పద్మక్రాంతి ఆగస్టు 12 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**



బ్యాంకాక్ నుంచి హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారతీయ మహిళా ప్రయాణికురాలి నుంచి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు 13.3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు డిఆర్ఐ అధికారులు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. నిర్దిష్ట వివా సమాచారం మేరకు డిఆర్ఐ హైదరాబాద్ జోన్ యూనిట్(హెచ్ జెడ్ యు) అధికారులు ఈనెల 11వ తేదీన భారతీయ మహిళా ప్రయాణీకురాలిని చెక్ ఇన్ లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా 20 ప్యాకెట్లలో ఆకుపచ్చ రంగు ముద్దలాంటి పదార్థం కనిపించింది. క్షేత్రస్థాయిలో ఈ పదార్థాన్ని అధికారులు పరిశీలించగా గంజాయిగా నిర్ధారించారు. స్వాధీనం చేసుకున్న ఈ పదార్థం 13.3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిగా గుర్తించారు. దీని విలువ అక్రమ మార్కెట్లో సుమారుగా 13.3 కోట్ల ప్యాకేజింగ్ మెటీరియల్ తో పాటు అధికారులు స్వాధీనం చేసుకున్నారు సదరు ప్రయాణికురాలిని నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెన్స్(ఎన్ డిపిఎస్) చట్టం 1985 నిబంధనల కింద అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తదిపరి విచారణలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని అధికారులు తెలిపారు.

# పీర్జాదిగూడలో ఘనంగా "హర్ ఘర్ తిరంగా ర్యాలీ"

## స్వాతంత్ర సమరయోధుల సేవలు చిరస్మరణీయం

## - పీర్జాదిగూడ వెస్ట్ బీజేపీ అధ్యక్షుడు, రాంపల్లి యాదగిరి గౌడ్

**మేడిపల్లి,ఆగస్టు 12,పద్మక్రాంతి:**





పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వెస్ట్ బీజేపీ అధ్యక్షులు రాంపల్లి యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో "హర్ ఘర్ తిరంగా"ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కంజుల సుగుణ రెడ్డి,పీర్జాదిగూడ కార్యవర్గ కమిటీ సభ్యులు కొండకింది వాసుదేవ రెడ్డి,మల్లెల సంతోష్, తుపాకుల గోపాల్,మాధవిలత,బండి మహేష్ యాదవ్,వెంకటేష్ గౌడ్,పద్మ నాయక్,సురేష్,బీజేపీ కార్యకర్తలు, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని తిరంగా యాత్రను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా దేశ స్వాతంత్రయం కోసం అసువులు బాసిన స్వతంత్ర సమరయోధుల స్మరించుకున్నారు.

# విద్యార్థులకు టై, బెల్టు,బ్యాడ్జిలు సమకూర్చిన ప్రవాస భారతీయుడు కొప్పుల జైవర్ధన్ రెడ్డి...



**పద్మ,క్రాంతి ఆగస్టు12,(కల్వకుర్తి ప్రతినిధి):**

కల్వకుర్తి మండలంలోని పంజగుల ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు దారమోని గణేష్ సమక్షంలో ఆస్ట్రేలియా దేశంలో స్థిరపడిన ముకురాల గ్రామానికి చెందిన కొప్పుల జైవర్ధన్ రెడ్డి అనే ప్రవాస భారతీయుడు సహకారంతో పంజుగుల గ్రామంలో చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై,బెల్టు,బ్యాడ్జి లు అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా ధారమోని గణేష్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యార్థులకు తనకు తోచిన సహకారాన్ని గత కొద్ది సంవత్సరాలుగా చేస్తున్నానని ఇప్పటికీ దాతల సహాయంతో సుమారు 6 లక్షలకు పైగా ఖర్చుతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేశానని ప్రభుత్వ పాఠశాలలు బలంగా ఉంటేనే విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత విద్యను అభ్యసించి పల్లెల నుండి గ్రామాల నుండి ఉన్నత శిఖరాలకు ఎదిగి మంచి ఉద్యోగాలు సాధిస్తారని ఆశాభావంతోనే పంజుగుల్ గ్రామంలో



విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన వరవడితో విద్య అందించే విధంగాసహకరిస్తుంటారని.ఈరోజు పాఠశాలవిద్యార్థులకు టై ,బెల్టు ,బాడ్జిని అందించడం కొరకు సహకరించిన కొప్పుల జై వర్ధన్ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు గ్రామ ప్రజల తరఫున,విద్యార్థిని తల్లిదండ్రుల తరఫున దారమోని గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య గౌడ్.గ్రామపంచాయతీ కార్యదర్శి గుత్తి కృష్ణ.పాఠశాల ఉపాధ్యాయ బృందం .రామేశ్వరయ్య. ఆంజనేయులు.శివకుమార్. వైదూర్య. మురళి. గ్రామ యువకులు బాలరాజు. శ్యామ్ తదితరులు ఉన్నారు.

# అనుమతులు లేకుండా రీ హ్యాబి టేషన్ కేంద్రాలలో నడిపితే సీజ్ చేస్తాం

## జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయ పూర్ణిమ




**పద్మక్రాంతి ఆగస్టు 12 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

వైద్య ఆరోగ్యశాఖ నుంచి అనుమతులు లేకుండా రీ హ్యాబి టేషన్ కేంద్రాలలో నడిపితే సహించేది లేదని, అనుమతులు లేకుండా కొనసాగిస్తే వాటిని తక్షణమే సీజ్ చేస్తామని రంగారెడ్డి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ విజయ పూర్ణిమ హెచ్చరించారు.గండిపేట మండలం రూరల్ హెల్త్ సెంటర్ నార్సింగి పరిధిలోగల డి అడిక్షన్ సెంటర్లను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డాక్టర్ విజయ పూర్ణిమ ఆకస్మికంగా మంగళవారం అధికారులతో కలిసి అకస్మిత తనిఖీలు చేశారు.మొదటగా కిస్మత్పూర్ లో గల నోవా రీ హ్యాబిటేషన్ సెంటర్ ను తనిఖీ చేశారు.ఇక్కడ ఉన్న వసతులను ఆమె పరిశీలించారు. ఇప్పటివరకు వారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి అనుమతి పొందలేదని గుర్తించారు . సరియైన అనుమతులు లేకుండా డి అడిక్షన్ సెంటర్ నడపడం నేరమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అన్ని అనుమతులు తీసుకొని సెంటర్ నడపాలని సూచించారు. లేనిచో హాస్పిటల్ సీజ్ చేయడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. అనంతరం గౌలిదొడ్డిలో గల కాడాబామ్స్ డి అడిక్షన్ సెంటర్ ను (మెంటల్ హెల్త్ సెంటర్ను) సందర్శించారు. అక్కడ అన్ని అనుమతులతో సవ్యంగా హాస్పిటల్ నడుస్తున్నట్టు గుర్తించారు. ఫీజు ఇష్టం ఉన్నంత తీసుకోవద్దని ఫీజు స్ట్రక్చర్ బోర్డు రిసెప్షన్ దగ్గర డిస్ప్లే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ అధికారి కొండా విమల, ఆరోగ్య విస్తీర్ణ అధికారి పోలా శ్రీధర్, సాల్మన్ రాజు, ఎమ్మెల్ హెచ్ పి డాక్టర్ సుష్మా, సూపర్వైజర్ లక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ ఫిమేల్ దన్ని భాయ్, సుజాత మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళా పొదుపు సంఘాల నిధులు గోల్ మాల్

- ఫోర్జరీ సంతకాలతో డ్వాక్రా సంఘాల మహిళలకు కుచ్చుటోపి

**పద్మక్రాంతి,ఆగస్టు 12(యాచారం):**



మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో మహిళా పొదుపు సంఘాల డబ్బులు బుక్ కీపర్ వరలక్ష్మి పక్కదారి పట్టించారు అంటూ మంగళవారం యాచారం ఎస్బిఐ బ్యాంకు ముందట ధర్నాకు దిగారు.

వారు తెలిపిన వివరాల ప్రకారం.. పొదుపు సంఘాలు గౌరి, తిరుమల, దుర్గ బాయి, హారతి, సాయిరాం, మల్లన్న, శ్రీనిధి,మణికంఠ, ఈ గ్రూపులను కలుపుకొని 35డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి.వారికి తెలియకుండానే సంతకాలను ఫోర్జరీ చేసి, దాదాపుగా రూ.2 కోట్లు స్వాహా చేసినట్లు గ్రూప్ సంఘాల మహిళలు ఆరోపిస్తున్నారు.తమకు న్యాయం చేయాలని ఎస్బిఐ బ్యాంకు సేవలను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. ప్రతి నెల బ్యాంకుకు వెళ్లి డబ్బులు చెల్లించి, తాము తీసుకున్న అప్పును మొత్తం కట్టేసిన ఇంకా తీరలేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.తమ చెల్లించిన స్లిప్పులపై స్టాంపు మేము వెయ్యలేదని అధికారులు అంటున్నారు.అధికారులపై మహిళలు మండిపడ్డారు.బుక్ కీపర్ గడల వరలక్ష్మి ,బ్యాంకు మేనేజర్ కలిసే నిధులను స్వాహా చేశారని ఆరోపిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు.

## జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో

# సౌర విద్యాయాగ మహోత్సవం

**పద్మక్రాంతి, ఆగస్టు 12,( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):**



సంగారెడ్డి మండలం పసల్వాదిలోని జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో సౌర విద్యాయాగ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. మంగళవారం విద్యాపీఠంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆగస్టు 15,16,17 మూడు రోజుల పాటు విద్యా గణపతి, అపరాజిత నవయాతన, శ్రీవిద్యా యాగం వంటి క్రతువులు జరుగుతాయన్నారు. శ్రీవిద్యా సాంప్రదాయంలో 12 రకాల విశేష అర్చనలు, 108 విశేష ప్రసాదాలు, లక్షల సూర్య నమస్కారాలతో తొలిసారిగా సూర్యమేరువు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో విద్యాపీఠం సహాధ్యక్షులు ప్రశాంత్ కుమార్, విద్యాపీఠం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుట్ల సెక్రటరీకి షోకాజ్ నోటీసులు జారీ చేసిన డీపీవో






**పద్మక్రాంతి, ఆగస్టు12(ఇబ్రహీంపట్నం ప్రతినిధి)**

రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నివాస అనుమతులతో రిసార్ట్,స్విమ్మింగ్ పూల్ నిర్మాణంపై పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ కి జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి షోకాజ్ నోటీసులు జారి అయ్యాయి.పంచాయతీరాజ్ చట్టాలకు విరుద్ధంగా విధులు నిర్వహించాడని కలెక్టర్ కి ఫిర్యాదు అందడంతో డిపిఓ సురేష్ ఆదేశాల మేరకు డిఎల్పిఓ సాధన గత నెలలో అట్టి రిసార్ట్ నీ పర్యవేక్షించారు.వివరణ కోరుతూ ఆయనపై షోకాజ్ నోటీసులు మంజూరు చేసామని డిపిఓ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపారు.

# సీతారాం ఏచూరి గొప్ప సిద్ధాంతకర్త..



**పద్మక్రాంతి, ఆగస్టు 12, (కల్వకుర్తి ప్రతినిధి):**

సిపిఎం పార్టీ అఖిల భారత మాజీ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి. 73వ జయంతి సిపిఎం పార్టీ కార్యాలయం కల్వకుర్తిలో ఘనంగా నిర్వహించారు.

ముందుగా సీతారాం ఏచూరి చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఏపీ.మల్లయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.ఆంజనేయులు మాట్లాడుతూ అగ్రవర్ణంలోపుట్టి ఉన్నత చదువులు అభ్యసించి సమాజంలో ఉన్నటువంటి ఆర్థిక దోపిడి సామాజిక అణచివేత కుల వివక్షత లాంటి రుగ్మతల రూపుమాపటం కోసం. మార్క్సిజం తప్ప వేరే మార్గం లేదని నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప సిద్ధాంతకర్త ఆచరణ వాది అని అన్నారు. ఆయన ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కార్యదర్శిగా రాజ్యసభ సభ్యుడిగా సిపిఎం జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ సమాజ శ్రేయస్సు కోసం దేశాభివృద్ధి కోసం బూర్జువా పాలక ప్రభుత్వాలను ఎప్పటికప్పుడు నిలదీస్తూ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలకురూపకల్పన చేశారని అన్నారు. గత సంవత్సరం అనారోగ్యంతో ఆయన మరణించినప్పటికీ ఆయన ఆశయాలను కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలుగా కొనసాగిస్తామని తెలిపారు.

కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేష్. జగన్.చంద్రయ్య, జంగయ్య. మహేష్.శ్రీనివాసులు.మల్లేష్. తదితరులు ఉన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# పుస్తకాలతో ఎంతో జ్ఞానం వస్తుంది

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వర్రీ లలిత్ నందా



**పద్మక్రాంతి ఆగస్టు 12 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతర్జాతీయ లైబ్రరీ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ లోని డా బి ఆర్ అంబేద్కర్ గారి లైబ్రరీ నీ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వర్రీ లలిత్ నందా మాట్లాడుతూ..... పుస్తకాల వలన ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చు ఎంతో జ్ఞానం వస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో పచ్చ శ్రీనివాస్, ఉమ మహేశ్వరి, నయీం, గొడుగు సంజీవ, పతియర నరసింహ, రాధ కృష్ణ, రాజేంద్రనగర్ విలేజ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ ముదుమాల, చెరుకుల రవి, శంకర్,నికిల్, గడ్డం శివ లింగం సందీప్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# పిజేటీఎయులో ఘనంగా జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవం



**పద్మక్రాంతి ఆగస్టు 12 (రాజేంద్రనగర్, ప్రతినిధి):**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజేటీఎయు)లో జాతీయ గ్రంథపాలకుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరిగింది.రాజేంద్రనగర్ లోని నాలెడ్జ్ మేనేజ్మెంట్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు, నాలెడ్జ్ మేనేజ్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు. పద్మశ్రీ ఎస్సార్ రంగనాథన్ 133వ జయంతిని పురస్కరించుకొని జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా యూనివర్సిటీ లైబ్రేరియన్ డాక్టర్ వివేకవర్ధన్ జాతీయ గ్రంథపాలకుల దినోత్సవ ప్రాధాన్యత గురించి వివరించారు. నాలెడ్జ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందుతున్న వివిధ సేవలను ఆయన వివరించారు. యూనివర్సిటీ లైబ్రరీ సేవలు గురించి విద్యార్థులు ఈ సందర్భంగా పంచుకున్నారు. డిజిటల్ మాధ్యమాలు ఎన్ని అందుబాటులోకి వచ్చిన గ్రంథాలయాల యొక్క ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని యూనివర్సిటీ డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ ఝాన్సీ అన్నారు. గ్రంథాలయ సేవలను విద్యార్థులంతా విరివిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఉన్నతాధికారులు డాక్టర్ బలరాం, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ ఈశ్వరి, డాక్టర్ శశికళ తో పాటు, విద్యార్థులు లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ లైబ్రరీ

# రైతు బీమాను అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయ అధికారిణి ఉష




**పద్మక్రాంతి ఆగస్టు 12 (చేవేళ్ల, ప్రతినిధి):**

రైతు బీమాకు 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులు రైతు బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి ఉ ష అన్నారు.మొయినాబాద్ రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ అధికారి ఉష చేవెళ్ల డివిజన్ వ్యవసాయ అధికారి బి జె సురేష్ బాబుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిని ఉష మాట్లాడుతూ.... రైతు బీమాకు 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులు
అర్హులు అవుతారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 5 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నదని, దానిని ప్రతి అర్హుడూ తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని కోరారు. అలాగే కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడానికి రైతు రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని తెలిపారు.రైతుల కోసం వ్యవసాయ యంత్రీకరణ పరికరాలు అందుబాటులో ఉన్నాయని మరియు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. అలాగే, రైతులు ప్రకృతి వ్యవసాయం చేయాలని, పురుగుమందుల వాడకాన్ని తగ్గించుకోవాలని ఆమె సూచించారు.ప్రతి మంగళవారం జరిగే రైతు నేస్తం కార్యక్రమానికి అందరూ హాజరై అందజేయబడే విలువైన సమాచారాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రైతులు యూరియా మరియు ఇతర వ్యవసాయ ఇన్‌పుట్స్ లభ్యత వంటి విషయాలను కూడా చర్చించారు.ఈ కార్యక్రమంలో చెవెళ్ల డివిజన్ ఎడిఎ, మొయినాబాద్ మండల వ్యవసాయ అధికారిణి అనూరాధ, ఏఈఓ సునీల్ , రైతులు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# చందానగర్‌లో భారీ దోపిడీ

**హైదరాబాద్,ఆగస్ట్12(పద్మక్రాంతి):**

హైదరాబాద్ మహా నగరంలో ఓ జ్యువెలరీ షాపులో కాల్పులు జరిపిన దుండగులు భారీ దోపిడీకి ఒడిగట్టారు. చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్ షాపులో కొంతమంది దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు. ఒక్కసారిగా దుకాణం లోపలికి ప్రవేశించిన దొంగలు తుపాకులతో బెదిరింపులకు దిగారు. అక్కడున్న సిబ్బంది బెదిరించి పెద్దఎత్తున నగలు ఎత్తుకెళ్లారు. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది ప్రయత్నించగా.. కాల్పులకు తెగపడ్డారు. షాపు డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌండ్ల కాల్పులు జరిపారు దుండగులు. ఈ దాడిలో అతనికి తీవ్రగాయాలు అయ్యాయి. అనంతరం సీసీ కెమెరాలపైనా కాల్పులు జరిపారు. షాపు తెరిచిన 5 నిమిషాల్లోనే భారీ దోపిడీకి పాల్పడి అక్కడ్నుంచి కేటుగాళ్లు ఉడాయించారు. షాపు సిబ్బంది, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అయితే, దోపిడీ అనంతరం దుండగులంతా జహీరాబాద్ వైపు పారిపోయినట్లు-గుర్తించారు.

# శిథిలావస్థలో షాద్ నగర్ డబుల్ బెడ్ రూములు

- డబుల్ బెడ్ రూం ఇళ్లను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు
- త్వరలోనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు ఇచ్చేందుకు సంసిద్ధం

**షాద్ నగర్, 12 ఆగస్ట్ (పద్మక్రాంతి ప్రతినిధి ):**



షాద్ నగర్ పట్టణంలోని ప్రశాంత్ నగర్ లో ప్రభుత్వం గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను స్థానిక కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. మంగళవారం షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ ఆదివాసి గిరిజన రాష్ట్ర కోఆర్డినేటర్ పి రఘునాయక్, మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం, సీనియర్ నాయకులు అగ్గనూరు బస్వం తదితరులు సాయంత్రం డబుల్ బెడ్ రూమ్ అపార్ట్మెంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అపార్ట్మెంట్లు అనేక కిటికీ అద్దాలు ధ్వంసం కావడం, అపార్ట్మెంట్ చుట్టూరా పిచ్చి మొక్కలు పేరుకుపోవడం, అనేక చోట్ల పగుళ్లు రావడం సిమెంటు పెచ్చులు ఊడిపోవడం రోడ్లు అధ్వానంగా మారడం, ఇంకా అనేక సౌకర్యాలు లేకపోవడం లాంటి సమస్యలతో పాటు వాటర్ ట్యాంక్స్ చెల్లాచెదురుగా పడిపోయి ధ్వంసం కావడం లాంటి పరిస్థితులను పరిశీలించారు. పేద ప్రజలకు సొంత ఇంటి కల నెరవేరేందుకు ఇండ్లను అందుబాటులోకి తీసుకువచ్చి అన్ని సౌకర్యాలు వసతులతో వాటిని సిద్ధం చేసి లబ్ధిదారులకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఈ నేపథ్యంలో ఇక్కడి పరిస్థితులు పరిశీలించేందుకు వచ్చినట్లు రఘునాయక్ మీడియా తెలిపారు. పరిస్థితులు ఇక్కడ చాలా అద్వానంగా మారాయని చెప్పుకొచ్చారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవ మేరకు అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ తదితరులను రప్పించడం జరిగిందని అప్పట్లో ఆయా సౌకర్యాలు సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు కొంత బడ్జెట్ను కోరడం జరిగిందని, ఎమ్మెల్యే కృషితో ఏడు కోట్ల రూపాయలు మంజూరు కావడం జరిగిందని అయితే గతంలో ఇక్కడ చేపట్టిన పనులకు వాటి అవసరాలకు ఈ నిధులను వాడుకున్నారని దీంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవానికి అడ్డంకులు ఏర్పడ్డాయని చెప్పుకొచ్చారు. ఎమ్మెల్యే ఎంతో కష్టపడి ఇండ్లను అందుబాటులోకి తెచ్చేందుకు అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని రఘునాయక్ చెప్పుకొచ్చారు. అయితే ఇక్కడ పరిస్థితులు బాగా లేవని ముఖ్యంగా కొన్ని అపార్ట్మెంట్లోని ఇండ్లు ఎవరు పడితే వారు తాళాలు వేసుకుని వెళ్లిపోయారని పలు ఎందుకు తాళాలు వేసుకుని వెళ్లిపోయారు అసలు ఆ ఇల్లు ఎవరివి తెలియకుండా పోయిందని అంత అస్తవ్యస్తంగా ఉందని కాంగ్రెస్ బృందం పరిశీలనలో వెల్లడైనట్లు తెలిపారు. ప్రస్తుతం పేద ప్రజల కోసం నిర్మించిన ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరలోనే అన్ని పనులు చేయించి అన్ని సౌకర్యాలు కల్పించి వీటిని వినియోగంలోకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వ అధికారులు సంసిద్ధం అవుతున్నట్లు వారు ప్రకటించారు.

# రానున్న రెండు రోజులు కురిసే వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.



- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి.

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 12, (పద్మక్రాంతి ప్రతినిధి):**

నిరంతర వర్షాల దృష్ట్యా రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందు వల్ల అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాలు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, వన మహోత్సవం, ఇందిరమ్మ ఇండ్లపై ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే నాలాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం మనుషులు, జంతువులు జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. 15 సెంటీ మీటర్ల వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్హాల్స్ సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తున్నందున వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన లక్ష్యాన్ని వంద శాతం పూర్తి చేయాలని, వారం లోగా పూర్తి స్థాయిలో మొక్కలు నాటాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇండ్లకు నిర్మాణాలు పూర్తయిన వాటికి బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, డివియేషన్ వల్ల నిలిచిపోయిన ఇండ్లకు సంబంధించి ప్రొసిడింగ్స్ ఇవ్వాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలను ఈ నెల 16లోగా సమర్పించాలని కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ - 7993103347, 040-23237416 కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్లో డీఆర్ఓ సంగీత, డీఆర్డీఓ పీడీ శ్రీలత, డీపీఓ సురేష్ మోహన్, వ్యవసాయ శాఖ అధికారి ఉష, హౌసింగ్ పీడీ నాయక్, డీఈఓ సుశీంద్రరావు, ఎస్సీ సంక్షేమ అధికారి రామారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులపై సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ప్రత్యేక తనిఖీలు.

- రైస్ మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే సహించేది లేదు.
- సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ అడిషనల్ ఎస్ పి. సూర్యనారాయణ.

**రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 12 (పద్మక్రాంతి ప్రతినిధి):**



రైస్ మిల్లర్లలో అక్రమాలకు పాల్పడితే ఏమాత్రం సహించేది లేదని సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైస్ గోడౌన్స్ లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్ మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో శ్రీ రామ్ రైస్ మిల్లులో సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ అడిషనల్ ఎస్ పి. సూర్యనారాయణ, డి.ఎస్.పి ఏ. రమణారెడ్డి, సీఐ అజయ్, ఎస్ఐ కృష్ణ, డిప్యూటీ తహాసిల్దార్ వై. రామకృష్ణ, టి ఏ జంగయ్యల బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీల్లో 2022-23 ఏడాది రబి సీజన్ కు సంబంధించిన ప్యాడి రైస్ 33,47, 960 క్వింటాళ్లు కేటాయింపు కాగా ప్రస-్తుతం తనిఖీల్లో 19,80,130 షాట్ ఫాల్ వచ్చినట్లు (తేలినట్లు ) రంగారెడ్డి జిల్లా సివిల్ సప్లై ఇన్ఫోర్స్మెంట్ అడిషనల్ సూపరిండెంట్ సూర్యనారాయణ తెలిపారు. దీని విలువ రూ. 7,10,21,939 కోట్లు (ఏడు కోట్ల పది లక్షల ఇరవై ఒక్క వేయి తొమ్మిది వందల ముప్పై తొమ్మిది రూపాయలు ) అని తెలిపారు. అక్రమాలకు పాల్పడిన శ్రీరామ్ రైస్ మిల్ యజమానిపై చర్యలు తీసుకొనేందుకు స్థానిక పోలీసులకు సిఫారసు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా లక్ష్మీ వెంకట సాయి రైస్ మిల్లులో సైతం తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో రైస్ మిల్లులో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఇప్పటికే ఇబ్రహీంపట్నంలోని రైస్ గోడౌన్ లో తనకే నిర్వహించగా అక్కడ కూడా షాట్ ఫాల్ వచ్చినట్లు తెలిపారు. అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లర్లపై చట్టపరిచిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా రైస్ మిల్లులను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.



# తిరంగా పతాకాన్ని గర్వంగా ఎగురవేద్దాం.

**రాష్ట్ర బిజెపి నాయకుడు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి**

**పద్మక్రాంతి, ఆగస్టు 12, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్:**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి ఆధ్వర్యంలో హర్ గర్ తిరంగా ర్యాలీకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పీఎం నరేంద్ర మోడీ దృఢమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందన్నారు.
ఆపరేషన్ సింధు అఖండ విజయం సాధించిన తర్వాత దేశవ్యాప్తంగా ప్రజలు జాతీయ పతాకంతో దేశభక్తి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంబి బాలకృష్ణ, బిజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాబోతుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీ రెడ్డి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్, బీజేపీ టౌన్ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, జిల్లా బీజేపీ కౌన్సిల్ సభ్యులు లక్ష్మరెడ్డి, యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి రేఖా, బీజేవైఎం టౌన్ అధ్యక్షుడు పిట్టల నరేష్, ఎస్సీ మోర్చా టౌన్ అధ్యక్షుడు జగదీష్ సింగ్, విశ్వనాథ్, మిడ్జిల్ బిజేపీ మాజీ అధ్యక్షుడు నరేందర్, నరేష్, వెంకటయ్య, వట్టెం భీమయ్య, నవీన్, గణపతి, మోతిలాల్, శశాంక్, సూరజ్, దినేష్, మిరాజ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేసినట్లు నిరూపిస్తే ఏశిక్షకైనా సిద్ధం

- తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు
- కొత్తపల్లి ఇసుకతో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ఎలాంటి సంబంధం లేదు.
- కాంగ్రెస్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే సోదరుడు దుశ్యంత్ రెడ్డి స్పష్టీకరణ.

**పద్మక్రాంతి, ఆగస్టు 12, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :**



జడ్చర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి ఇసుక రవాణాలో ఎక్కడా జోక్యం చేసుకోలేదని,నల్లకుంట చెరువును కబ్జాల నుండి కాపాడిందే అనిరుధ్ రెడ్డి అని ఎమ్మెల్యే సోదరుడు దుశ్యంత్ రెడ్డి తెలిపారు. జడ్చర్ల కేంద్రంలో జనంపల్లి దుష్యంత్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నవాబుపేట మండలంలోని చౌదూరు లో కొనుగోలు చేసిన 4.18 గుంటల భూమిలో ఎలాంటి వివాదాలు లేకపోయినా, తనపై తప్పుడు ఫిర్యాదులు చేసారని అయన అవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హయాంలో 30 ఏళ్లు వెనక్కి పోయిన జడ్చర్ల అభివృద్ధిని అనిరుధ్ రెడ్డి ముందుకు తీసుకుపోయారని కితాబిచ్చారు. జడ్చర్ల నియోజకవర్గంలో తాను ఎప్పుడూ అవినీతికి పాల్పడలేదని, ఏ విషయంలోనూ తప్పు చేయ-లేదని స్పష్టంగా చెప్పగలనని అన్నారు. కొందరు బిఆర్ఎస్ పార్టీకి చెందిన వ్యక్తులు స్వలాభం కోసం నాపై ఆధారంలేని ఆరోపణలు చేసి, బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి)
తెలుగు దినపత్రిక

# ఘనంగా శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు.

**అంగరంగ వైభవంగా శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ కళ్యాణోత్సవం.**

**దేవాదాయ, పౌండర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాట్లు.**

**మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి సమక్షంలో బందోబస్తు.**

**శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాలకు హాజరైన ప్రముఖులు, భక్తులు.**







**మహేశ్వరం, ఆగస్టు 12( పద్మక్రాంతి ప్రతినిధి):**

శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాల గ్రామంలో స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ అమ్మవారు బోనాల ఉత్సవం, కళ్యాణ మహోత్సవాలు వేలాది భక్తుల సమక్షంలో నిర్వహించారు. కళ్యాణానికి ముందు పెద్ద ఎత్తున శివసత్తులు అగ్నిగుండం లో నడిచి అమ్మవారి గర్భగుడిలోకి వెళ్ళారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాకేష్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహ రెడ్డి తదితరులు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, అతి పురాతన స్వయంభు శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ దేవాలయం బోనాల ఉత్సవానికి అశేషంగా తరలివచ్చిన భక్తులు తాళమేళాలతో, డప్పుల వాయిద్యాలతో, పోతరాజుల వీరంగంతో, శివసత్తుల ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారని తెలిపారు. ఉత్సవాలు శాంతియుతంగా ముగిసేలా అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఉత్సవాలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించిన మున్సిపల్ సిబ్బంది, పోలీస్ శాఖకు సబితా ఇంద్రారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిగళ్ళ రత్నం, బిఆర్ఎస్ నాయకులు వెంకట్ రాజిరెడ్డి, సామ్యూల్ రాజు, ఆలయ పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

## రోగులకు సరసమైన ధరల్లో మెడిసిన్ అందజేయాలి.

- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి
- తుక్కుగూడలో శ్రీ సూర్య ఫార్మసీ, జనరల్ స్టోర్ ప్రారంభం.





**మహేశ్వరం, ఆగస్టు 12, (పద్మక్రాంతి ప్రతినిధి):**

సామాన్య రోగులకు సరసమైన ధరలకు మెడిసిన్ ఇవ్వాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలోని మంఖాల్ గేట్ ఎదురుగా శ్రీ సూర్య ఫార్మసీ, జనరల్ స్టోర్ ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.. శ్రీ సూర్య ఫార్మసీ లో జనరల్ మెడిసిన్ తో పాటు జనరిక్ మెడిసిన్ అందుబాటులో ఉంచడం గర్వంగా ఉందన్నారు. ఫార్మసిస్ట్ సాయి తేజ, కొర్ర సాయి నాయక్ లు మాట్లాడుతూ.. మా శ్రీ సూర్య ఫార్మసీలో జనరల్ మెడిసిన్, జనరిక్ మెడిసిన్, జనరల్ వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. అదేవిధంగా రోగులకు మెడిసిన్ డిస్కౌంట్ తో పాటు 5 కిలోమీటర్ల వరకు హోం డెలివరీ చేస్తామని చెప్పారు. ఈ ప్రారంభంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నిమ్మగూడెం శ్రీనివాస్ గౌడ్, రవినాయక్, శామ్యూల్ రాజ్, ఉప్పునంతల శ్రీనివాస్, మా శ్రీ సూర్య ఫార్మసీ డైరెక్టర్ శంకర్ భాయి పాల్గొన్నారు.

## విద్యార్థుల మధ్య గ్యాంగ్ వార్

- కేసు నమోదు చేసిన పోలీసుల దర్యాప్తు

**హైదరాబాద్,ఆగస్ట్12(పద్మక్రాంతి):**

ఎల్బీనగర్‌లో విద్యార్థి గ్రూపుల మధ్య జరిగిన గ్యాంగ్ వార్ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నట్లుగా సిసి కెమెరాల్లో నమోదు అయ్యింది. శుక్రవారం ఈ ఘటన జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కొట్టుకున్న విద్యార్థులంతా అవినాష్ కాలేజీ వారుగా తెలుస్తోంది. ఒక గ్యాంగ్‌పై మరో గ్యాంగ్ దాడి చేసుకున్న దృశ్యాలు సీసీ ఫుటేజ్‌లో రికార్డ్ అయ్యాయి. గ్యాంగ్ వార్‌పై ఎల్బీనగర్ పోలీసులు కేసులు నమోదు చేశారు. మొత్తం 15మందిపై ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. విద్యార్థుల మధ్య వాగ్వాదం జరగడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై కాలేజీ నిర్వాహకులను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు ఘర్షణ పడుతుంటే కాలేజీ నిర్వాహకులు ఏం చేస్తున్నారని పోలీసులు ప్రశ్నించారు. అయితే ఘర్షణలో పలువురు విద్యార్థులకు గాయాలైనట్లు సమాచారం. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు పోలీసులు చెప్పారు. అయితే, కాలేజీ యాజమాన్యంపై విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చదువు చెబుతారని తమ పిల్లలను కాలేజీకి పంపిస్తే కాలేజీ నిర్వాహకులు ఇలాగేనా ప్రవర్తించేదని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం

- హైదరాబాద్ విద్యార్థిని శ్రీజావర్మ దుర్మరణం

**హైదరాబాద్,ఆగస్ట్12(పద్మక్రాంతి):**

అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన విద్యార్థిని మృతి చెందింది. ఎంఎస్ కోసం అమెరికా వెళ్లిన శ్రీజావర్మ రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. శ్రీజావర్మ ఈ మధ్యే ఎంఎస్ పూర్తి చేసింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి అపార్ట్‌మెంట్ నుంచి బయటకు వచ్చి భోజనం చేసేందుకు కారులో రెస్టరంట్‌కు వెళ్లింది. భోజనం చేసి తిరిగి వస్తుండగా ఆమె వాహనాన్ని ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీజా వర్మ తీవ్రంగా గాయపడి మృతిచెందింది. ప్రమాదం జరిగిన సమయంలో కారులో శ్రీజా వర్మతో పాటు ఆమె స్నేహితురాలు కూడా ఉన్నట్లు- సమాచారం. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా రామారుకల గ్రామానికి చెందిన శ్రీనివాస్ వర్మ, హేమలత దంపతులకు శ్రీజా వర్మ, శ్రేయా వర్మ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీనివాస్ వర్మ దంపతులు బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం నగరానికి వలస వచ్చారు. మేడ్చల్ జిల్లా గండిమైసమ్మ చౌరస్తా సమీపంలోని శ్రీకృష్ణానగర్‌లో నివాసముంటున్నారు. శ్రీనివాస్ వర్మ డ్రైవర్‌గా పనిచేస్తుండగా.. ఆయన భార్య ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నారు. వీరి పెద్ద కుమార్తె శ్రీజా వర్మ ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లింది. శ్రీనివాస్ వర్మ చిన్న కుమార్తె శ్రేయా వర్మ సైతం ఎంఎస్ చేసేందుకు 20 రోజుల క్రితం అమెరికా వెళ్లింది. ఈ వార్త తెలియడంతో తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరయ్యారు.

## సిబిఐకి న్యాయవాద దంపతుల హత్య కేసు

- స్వాగతించిన మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్,ఆగస్ట్ 12(పద్మక్రాంతి):**



న్యాయవాదులు గట్టు- వామనరావు దంపతుల హత్యకేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. హైదరాబాద్ అబిడ్స్‌లోని ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి.. ఈ విషయంపై మాట్లాడారు. గత ప్రభుత్వం హయాంలో వామనరావు దంపతులను దారుణంగా హత్య చేస్తే విచారణ కూడా సరిగ్గా చేపట్టలేదని మంత్రి విమర్శించారు. దీంతో వామనరావు తండ్రి వెంకటరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారని తెలిపారు. సుప్రీంకోర్టు తాజాగా ఈ కేసును సీబీఐకి అప్పగించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. వారి హత్యలో గత ప్రభుత్వంలోని కొంతమంది పెద్దల హస్తం ఉందని ఆరోపించారు. న్యాయవ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, దోషులు ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు- చెప్పారు. న్యాయవాదుల రక్షణ కోసం, చట్టం తెచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

# పిఓటి చట్టానికి తూట్లు పొడుస్తున్న రెవెన్యూ అధికారులు

- కోట్లాది రూ.ల విలువైన అసైన్డ్ భూముల విక్రయాలు
- అసైన్డ్ భూముల్లో నుంచి ఫామ్ హౌస్ లకు దర్జాగా రోడ్డు
- అసైన్డ్ భూమిలో నుండి ఫామ్ హౌస్ కు 40 ఫీట్ల దారి
- ఓ ప్రముఖ మంత్రి బంధువునంటూ ప్రచారం
- బడాబాబుల అధీనంలో నిరుపేదల భూములు
- విక్రయాలు జరిగినట్లు రుజువైతేనే పిఓటి కింద అసైన్డ్ భూములు స్వాధీనం అంటున్న రెవెన్యూ అధికారులు



**పద్మక్రాంతి ఆగస్టు 12 (చేవేళ్ల, ప్రతినిధి):**

కోట్లాది రూ.ల విలువైన అసైన్డ్ భూముల విక్రయాలు అప్పనంగా కొట్టేస్తున్నారు.ప్రభుత్వాలు సాగు చేసుకుని నిరు పేదలకు బతికేందుకు గాను కేటాయించిన అసైన్డ్ భూములను అమ్మరాదు కొనరాదు అని ఉన్న



పిఓటి చట్టానికి రెవిన్యూ అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి పిఓటి చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. అసైన్డ్ భూములను బతుకుదెరువు కోసం సాగు చేయకుండా విక్రయించిన కొనుగోలు చేసిన పి ఓ టి చట్టం కింద రెవిన్యూ అధికారులు ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి. కానీ రెవెన్యూ అధికారులు మాత్రం అసైన్డ్ భూములను అమ్మినట్లు కొన్నట్లు రుజువైతేనే పిఓపి కింద స్వాధీనం చేసుకుంటామని కర ఖండిగా చెబుతూ చేతులు దులుపుకుంటున్నారు. పత్రికల్లో కథనాలు వస్తున్న రెవెన్యూ అధికారులు మాత్రం స్పందించడం లేదు. కనీసం రెవెన్యూ అధికారులు విచారణ చేయకుండా సిబ్బంది లేరు,ఈభూములను సర్వే చేసేందుకు సర్వేయర్ లేరని సాకుతో రెవిన్యూ అధికారులు చేతులు దులుపుకుంటున్నరనే విమర్శలున్నాయి. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండల పరిధిలోని కమ్మేట, గొల్లపల్లి గ్రామాల్లో అసైన్డ్ భూములు యదేచ్ఛగా విక్రయాలు జరుగుతున్న, ప్రభుత్వ భూములను కబ్జాదారులు కబ్జాలకు పాల్పడుతున్న రెవెన్యూ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలున్నాయి. కమ్మెట రెవిన్యూ గ్రామపంచాయతీ పరిధిలోని 217 సర్వేనెంబర్ యందు ఉన్న అసైన్డ్ భూములు కొనుగోలు చేసి ఓ ఫామ్ హౌస్ కు దర్జాగా రోడ్డు 40 ఫీట్ల రోడ్డు వేసిన రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదు.ఓ ప్రముఖ మంత్రి బంధువునంటూ ప్రచారం చేసుకుంటూ ఓ బడాబాబు నిరుపేదల అసైన్డ్ భూములను కొనుగోలు చేశారు.భూమిలేని నిరుపేదల బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇచ్చేది అసైన్డ్ భూమి.

ఇందులో వ్యవసాయం చేసుకొని ఆ కుటుంబం జీవనం సాగించేందుకు అన్ని విధాల హక్కులు ఉంటాయి. అనుభవించి ఫలాలు పొందడం తప్ప వాటిని విక్రయించే అధికారం సదరు రైతుకు ఉ



ండదని రెవెన్యూలోని అసైన్డ్ చట్టం స్పష్టంచేస్తున్నది. దీన్ని ఉల్లంఘిస్తే అసలుకే మోసం వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నా అసైన్డ్ భూముల అమ్మకాలు ఆగడం లేదు. తాత్కాలిక ప్రయోజనాల కోసం తమ అసైన్డ్ భూములను ఇతరులకు అప్పగిస్తే దాన్ని సాకుగా చూపి పీవోటీ కింద నేరుగా స్వాధీనం చేసుకునే హక్కు ప్రభుత్వానికి, రెవెన్యూ అధికారులకు ఉన్నప్పటికీ లీజ్ పేరిట నోటరీ ద్వారా యధేచ్ఛగా అసైన్డ్ క్రయ విక్రయాలు జరుగుతుంటే రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. కమెట్ట రెవెన్యూ గ్రామపంచాయతీ సర్వేనెంబర్ 217 లో సుమారు 11ఎకరాల అసైన్డ్ భూమి ఫామ్ హౌస్ దారి కోసం కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయి. పక్కనే ఊరేళ్ల గ్రామ రెవెన్యూ పరిధిలోని, 193, 194, 195, లలోని పట్టా భూముల్లో నిర్మిస్తున్న ఫామ్ హౌస్ లకు %ళి%60 ఫీట్ల దారి %రి% కోసం ఈ సర్వే నెంబర్ లో 217 అసైన్డ్ భూములను

కొనుగోలు చేశారని స్థానికుల ఆరోపిస్తున్నారు. కొన్ని ఏళ్లనుండి అసైన్డ్ దారులు వారికిచ్చిన భూముల్లో సాగులోలేకపోవడం, ఈ అసైన్డ్ భూముల్లో ఫామ్ హౌస్ నిర్మాణాల కోసం జోరుగా మొరం తవ్వకాలతో ఏర్పడిన భారీ గుంటలు ఇందుకు నిదర్శనం. ఈ భూములపై రైతులు అనుభవించి ఫలాలు పొందడం తప్ప విక్రయించే అధికారం లేనప్పటికి యతేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఈ అసైన్డ్ భూముల కొనుగోలు, ఆక్రమణలో రాజకీయాపార్టీలకు చెందిన పలువు-రు ప్రముఖుల పేర్లు వినపడటం గమనార్హం. మరో చోట బాబు ఆ ఫామ్ హౌస్ ఎవ్వరిదను కుంటున్నావ్....?ఆ భూములు కొన్నది అధికార పార్టీకి చెందిన ఓ మంత్రికి కావాల్సిన బంధువులు అంటు పలానా మంత్రి పేరు చెప్పుకుంటున్న వైనం. పైగా అసైన్డ్ నుండి ఫామ్ హౌస్ రోడ్డుకు కలెక్టర్ నుండి అనుమతులు ఉన్నాయని ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం విడ్డురం. ప్రముఖులతో కాస్తో కూస్తో పరిచయం ఉన్నవారు కూడా వారి పేర్లు చెప్పుకుని వారిని వారు కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### అంతా లీజ్ పేరిట నోటరీ కొనుగోలు

భూమిలేని నిరుపేదల బతుకుదెరువు కోసం ప్రభుత్వం ఇచ్చేది అసైన్డ్ భూమి. ఇందులో వ్యవసాయం చేసుకొని ఆ కుటుంబం జీవనం సాగించేందుకు అన్ని విధాల హక్కులు ఉంటాయి. అనుభవించి ఫలాలు పొందడం తప్ప వాటిని విక్రయించే అధికారం సదరు రైతుకు ఉండదని తెలిసి లీజ్ పేరిట నోటరీ విక్రయాలు జరుపుతున్నారు. అమ్మాడనడానికి సాక్షం ఉండదు, కాని ఆధీనం లో మాత్రం ప్రైవేట్ వ్యక్తులు ఉంటున్నారు. మండలంలో వందల ఎకరాల అసైన్డ్ భూములు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి మారాయి. రెవె-న్యూ అధికారులు వెంటనే చర్యలు చేపట్టి ఆక్రమణకు గురైనా అసైన్డ్ భూములను ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### అనుమతులు లేని ఫామ్ హౌస్ అక్రమ నిర్మాణాలు

చేవెళ్ల మండలపరిధిలో పలు గ్రామాల పరిదిల్లో బిల్డింగ్ నిర్మాణాలకు అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దర్జాగా ఫామ్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు కొందరు రియల్ పొలిటికల్ బాబులు. మాకెవ్వరు అడ్డు అంతా మాఇష్టం అన్న తీరుతో బరితెగించి ఆక్రమణలకు పాల్పడుతున్నారని, అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అనుమతుల ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి అక్రమ నిర్మాణాలతో భారీగా గండి కొడుతున్నారు. మండల రెవెన్యూ అధికారులు చెర్యలు చేపట్టి అక్రమనిర్మాణాలకూ అడ్డుకట్టవేయాలని ప్రజలు, ప్రజా సంఘాలు కోరుతున్నారు.

### ప్రభుత్వ భూమిలోని అక్రమ రోడ్డును తొలగిస్తాం

**చేవెళ్ల మండల తహసీల్దార్**
**బి. క్రిష్ణయ్య**



కమ్మట సర్వేనెంబర్ 217 లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ అసైన్ భూమిలో అక్రమంగా వేసిన రోడ్డును తొలగిస్తాం. ప్రభుత్వ, అసైన్డ్ లావణి పట్టాల భూములను విక్రయించిన కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, పి ఓ టి చట్టం కింద భూములను స్వాధీనం చేసుకుంటాం. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక



# విదేశాల్లో స్పిరిట్ తొలి షెడ్యూల్

కథానాయకుడు ప్రభాస్.. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలయికలో 'స్పిరిట్' పేరుతో బహుభాషా చిత్రం రూపొందనున్న సంగతి తెలిసిందే. ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, క్రిషన్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. త్రిప్తి దిమ్రి కథానాయిక. ఈ సినిమా సెప్టెంబరు నెలాఖరున పూజా కార్యక్రమాలతో ప్రారంభం కానుంది. అయితే తొలి షెడ్యూల్ మాత్రం విదేశాల్లో మొదలు కానుందని సమాచారం. దీనికోసం సందీప్ ఇప్పటికే మెక్సికో, ఇండోనేషియా, మలేషియా, బ్యాంకాక్ తదితర దేశాల్లో లొకేషన్లు రెక్కీ చేసి పెట్టుకున్నారు. సినిమాలోని కీలక షెడ్యూల్స్‌ను అక్కడే ప్లాన్ చేస్తున్నట్లు- తెలిసింది. ప్రభాస్ నవంబరు నాటికి సెట్లోకి అడుగు పెట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఆయన ఈ భారీ యాక్షన్ ఎంటర్-టైనర్‌లో శక్తిమంతమైన పోలీసు పాత్రలో కనువిందు చేయనున్నారు. సంగీత దర్శకుడు హర్ష వర్ధన్ రామేశ్వర్ ఈ చిత్ర పాటల్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు- తెలిసింది.




# విడుదలకు ముందే కూలీ కలెక్షన్ల రికార్డు

రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో విడుదలవుతున్న చిత్రం 'కూలీ' విడుదలకు ముందే రికార్డులను సొంతం చేసుకుంది. తాజాగా ప్రీ బుకింగ్స్ ఓపెన్ చేయడంతో టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. దీంతో ఓవర్సీస్‌లో రికార్డు నమోదైంది. విడుదలకు రెండు రోజుల ముందే 'కూలీ' రెండు మిలియన్ల క్లబ్‌లో చేరిపోయింది. ప్రీమియర్స్‌లోనే ఈ స్థాయిలో వసూళ్లు సాధించిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. 2016లో రజనీకాంత్ నటించిన 'కబాలి' నార్త్ అమెరికాలో విడుదలకు ముందే 60 వేల డాలర్లు వసూళ్లు చేసిన మొదటి తమిళ సినిమాగా రికార్డు నెలకొల్పింది. ఇప్పుడు మళ్లీ తొమ్మిదేళ్ల తర్వాత ఆయన రికార్డును ఆయనే బ్రేక్ చేశారు. సూపర్‌స్టార్ రికార్డును బ్రేక్ చేయడం మళ్లీ ఆయనకే సాధ్యమని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన 'కూలీ' ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. నాగార్జున, ఆమిర్‌ఖాన్, ఉపేంద్ర, శ్రుతిహాసన్, సత్యరాజ్, సౌబిన్‌షాహిర్, మహేంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందించారు. తాజాగా విడుదల చేసిన పాటలు, -ట్రైలర్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. 'కూలీ'తో లోకేశ్ మరో సరికొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడంటూ నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.

# 14న విడుదలవుతున్న కూలీ, వార్-2

**తెలుగు రాష్ట్రాల్లో యధావిధిగా టిక్కెట్ రేట్లు**




కూలీ, వార్ 2 సినిమాలకు తెలంగాణలో టికెట్లు రేట్లు పెంచబోతున్నట్లు సోమవారం సాయంత్రం నుంచి వార్తలు వైరలయ్యాయి. అయితే ఈ నిర్ణయంపై అటు- అభిమానులతో పాటు- మువీ లవర్స్ కూడా తీవ్రంగా తప్పుబట్టారు. డబ్బింగ్ సినిమాలకు కూడా టికెట్ రేట్లు పెంచి ఈ దోచుకోవడం ఏంటి అని సోషల్ మీడియాలో నిర్మాతలతో పాటు- తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. దీంతో టికెట్ ధరలపై నిర్మాతలు వెనక్కి తగ్గినట్లు తెలుస్తుంది. సాధారణ టికెట్ ధరలకే ఈ సినిమా టికెట్‌లను అందుబాటులో ఉంచబోతున్నట్లు- సినీ వర్గాల సమాచారం. దీనికి సంబంధించి అప్‌డేట్ రానుంది. మరోవైపు ఈ రెండు సినిమాల బుకింగ్స్ ఓపెన్ కాబోతున్నాయి. రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న కూలీ సినిమాతో పాటు- హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో రాబోతున్న వార్ 2 చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అయితే ఈ రెండు డబ్బింగ్ సినిమాలకు తెలంగాణతో పాటు-



ఆంధ్రప్రదేశ్‌లో టికెట్ రేట్లు- పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చినట్లు- వార్తలు వస్తున్నాయి. కూలీ సినిమాకు తమిళనాడులో అత్యధిక టికెట్ ధర రూ.190 రూపాయలు ఉండగా.. తెలుగు రాష్ట్రాల్లో వచ్చేసరికి ఆ ధర దాదాపు రూ.450 నుంచి రూ.500 వరకు వెళుతుందని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు హిందీ నుంచి వస్తున్న డబ్బింగ్ చిత్రం వార్ 2 కి కూడా హిందీలో రూ.250 టికెట్ రేట్లు- ఉండగా.. తెలంగాణలో రూ.400 వరకు ఉండబోతుందని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇవే రేట్లు- కొనసాగితే.. భవిష్యత్తులో ప్రేక్షకులు థియేటర్లకి రావడం మానేసి.. ఓటీటీ- లేదా.. పైరసీ వెబ్‌సైట్‌లకు అలవాటుపడతారని విశ్లేషకులు భావిస్తున్నారు.




# నిరంతరాయంగా కాంతారా-2 చిత్రీకరణ

కన్నడ మూవీగా విడుదలై పాన్ ఇండియా స్థాయిలో ఆదరణ దక్కించుకున్న చిత్రం 'కాంతారా' ఇప్పుడు ప్రీక్వెల్‌గా రిషబ్‌శెట్టి 'కాంతారా: చాప్టర్1' రూపొందిస్తున్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. 'కాంతార2' మొదలైనప్పటి నుంచి వరుస ప్రమాదాలు, షూటింగ్‌కు అడ్డంకులు తలెత్తుతున్న సంగతి తెలిసిందే. ఇదేమైనా శాపమా? అంటూ కన్నడ ఇండస్ట్రీలో టాక్ మొదలైంది. దీనిపై చిత్ర నిర్మాత చలువే గౌడ స్పందించారు. సినిమాకు ఏర్పడిన అవరోధాలపై స్పందించారు. సినిమా షూటింగ్ సందర్భంగా దురదృష్టవశాత్తూ చోటు- చేసుకున్న సంఘటనలపై స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. సెట్‌లో ఒకే ఒక అగ్ని ప్రమాదం జరిగింది. మిగిలినవన్నీ సినిమాకు సంబంధం లేనివని అన్నారు. 2024 నవంబరులో కర్ణాటకలోని కొల్లూరు వద్ద జరిగిన ప్రమాదంలో చిత్ర బృందం గాయాలతో బయటపడింది. అలాగే 2025 జనవరిలో సెట్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు- చేసుకుంది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఆ తర్వాత ఇటీవల రిషబ్ శెట్టి సహా కొంతమంది టీమ్ సభ్యులు త్రుటిలో పడవ ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. కెమెరాలు, ఇతర పరికరాలు నీటిపాల య్యాయి. ము ఎక్కువగా దట్టమైన అటవీ ప్రాంతంలో చిత్రీకరణలు జరిపాం. ఉదయం 4 గంటలకు నిద్రలేచి, 4.30 కల్లా రెడీ అయి, షూటింగ్ స్పాట్‌కు వెళ్లిపోయే వాళ్లం. ఎట్టి పరిస్థితుల్లో ఉదయం 6 గంటలకు చిత్రీకరణ మొదలైపోయేది. 80 శాతం సినిమాను నిజమైన ప్రదేశాల్లోనే తెరకెక్కించాం. ఆ షూటింగ్ లొకేషన్స్ అన్నీ నగరానికి వందల కిలో మీటర్ల దూరంలో ఉన్నాయి. దీనికి తోడు వాతావరణం ఇబ్బంది పెడుతూనే ఉండేది. సమయం వృథా కాకూడదని కొన్ని యాక్షన్ సీక్వెన్స్‌ను వర్షంలోనే తీశాం. వివిధ కారణాల వల్ల షూటింగ్ ఆలస్యమవుతుంటే ఎవరికైనా కోపం వస్తుంది. అయితే, దీనికి ఎవరో ఒకరిని బాధ్యులను చేయలేం. కానీ, వచ్చి ఫుటేజ్ చూసిన తర్వాత మేము సమయాన్ని వృథా చేయలేదని పించిందని అన్నారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ అక్టోబరు 2న ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది.

# వార్-2 లో బాబీ డియోల్ రోల్?

ఎన్టీఆర్, హృతిక్ రోషన్ కీలక పాత్రల్లో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'వార్2' కియారా అడ్వాణీ కథానాయిక. అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించారు. ఆగస్టు 14న ఈ మూవీ విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ సినిమాలో కనిపించనున్నట్లు- సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా -ల్గ÷కె-మాక్స్‌లో బాబీ అతిథి పాత్రలో మెరుస్తారని సమాచారం. ఇటీ-వల జరిగిన ప్రీరిలీజ్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో ఎన్నో సర్‌ప్రైజ్‌లు ఉన్నాయని వాటిని ఎవరూ రివీల్ చేయొద్దని కోరారు. దీంతో ఆ సర్‌ప్రైజ్ ఈ పాత్రే కావొచ్చని అభిమానులు భావిస్తున్నారు. యానిమల్'తో మంచి విజయాన్ని అందుకుని అందరి ప్రశంసలు సొంతం చేసుకున్నారు బాబీ దేవోల్.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సినిమా విజయంలో స్క్రిప్ట్ కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు. సూర్య హీరోగా వచ్చిన 'కంగువా'లో ఆయన ప్రతి నాయకుడిగా కనిపించారు. అయితే ఆ సినిమా ఆశించిన స్థాయిలో ప్రేక్షకాదరణ సొంతం చేసుకోకపోవడంపై ఆయన స్పందించారు. స్క్రిప్ట్ సరిగా లేకపోతే ఏ సినిమా కూడా ఆడదని అన్నారు. సూర్య చాలా గొప్ప నటు-డు. 'కంగువా' మంచి విజయం సాధిస్తుందని అందరం అనుకున్నాం. కానీ మేం ఆశించింది జరగలేదు. నేను నటు-డిగా ఎదగడానికి సినిమాలు చేస్తున్నాను. అందుకే భిన్నమైన పాత్రలు ఎంచుకుంటాను. 'డాకు మహారాజ్'లో బాలకృష్ణతో నటించిన అనుభవం ఎప్పటికీ మర్చిపోలేను. ఆయన నిజంగానే మాస్ హీరో' అని తెలిపారు.



# రావు బహద్దూర్‌గా సత్యదేవ్

'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్. ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ -టైటిల్‌తో పాటు- ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదుర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు- తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చూట్టు- చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు- చిత్రబృందం ప్రకటించింది.




Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.